ప్రజాశక్తి

గురువారం 25 ఏప్రిల్ 2024 8 పేజీలు

కర్నూలు నంద్యాల

గౌస్‌దేశాయ్‌కి స్వాగతం పలుకుతున్న స్థానిక నాయకులు

వీకర్ సెక్షన్ కాలనీ

సమస్యలు పరిష్కరిస్తాం

- ఇంటింటి ప్రచారంలో పాణ్యం సిపిఎం అభ్యర్థి గౌస్ దేశాయ్

ప్రజాశక్తి-కర్నూలు క్రైమ్

సిపిఎంను గెలిపిస్తే స్మశాన వాటిక సమస్యలను పరిష్కరిస్తామని, ప్రతిరోజూ తాగునీరు వచ్చేలా కృషి చేస్తామని పాణ్యం సిపిఎం అభ్యర్థి డి.గౌస్‌దేశాయ్ అన్నారు. కర్నూలు కార్పొరేషన్ పరిధిలోని పాణ్యం నియోజకవర్గం 36, 37 వార్డులలో బీడీ వర్కర్స్ కాలనీ, పచ్చ బిల్డింగుల ఏరియాలో కాంగ్రెస్, సిపిఐ పార్టీలు బలపరిచిన సిపిఎం అభ్యర్థి డి. గౌస్ దేశాయి ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రజలు మాట్లాడుతూ గతంలో సిపిఎం పార్టీ ఎమ్మెల్యేగా గెలిచిన ఎం.ఎ.గఫూర్ చేసిన అభివృద్ధి తప్ప, గత 15 సంవత్సరాలుగా ఎలాంటి అభివృద్ధి జరగలేదని, తాము పడుతున్న బాధలను, సమస్యలను సిపిఎం అభ్యర్థి డి.గౌస్ దేశాయి దృష్టికి తీసుకవచ్చారు. డి.గౌస్ దేశాయి మాట్లాడుతూ వార్త 3లో

26న నామినేషన్ల పరిశీలన

- నేటితో నామినేషన్లకు తెర

- రిటర్నింగ్ అధికారి నారపురెడ్డి మౌర్య

ప్రజాశక్తి-కర్నూలు కలెక్టరేట్

ఈనెల 26న జరిగే నామినేషన్ల పరిశీలన ప్రక్రియకు రాజకీయ పార్టీ ప్రతినిధులు తప్పనిసరిగా హాజరయ్యే విధంగా చూడాలని పాణ్యం రిటర్నింగ్ అధికారి నారపురెడ్డి మౌర్య రాజకీయ పార్టీ ప్రతినిధులకు తెలిపారు. బుధవారం జాయింట్ కలెక్టర్ ఛాంబర్ లో రాజకీయ పార్టీ ప్రతినిధులతో ఆమె సమీక్షించారు. ఆమె మాట్లాడుతూ పోలింగ్ కేంద్రాల పేరు మార్పు (నామన్ క్లేచర్), ఆక్సిల్లారీ పోలింగ్ కేంద్రాల కొరకు జిల్లా కలెక్టర్ ద్వారా రాష్ట్ర ప్రధాన ఎన్నికల ప్రధానాధికారి దృష్టికి గతంలో తీసుకొని వెళ్లడం జరిగిందని, అందుకు సంబంధించిన అప్రూవల్ అయ్యాయని పాణ్యం రిటర్నింగ్ అధికారి రాజకీయ పార్టీ ప్రతినిధులకు తెలిపారు. ఈనెల 25న నామినేషన్ల గడువు ముగుస్తుందని, స్వీకరించిన నామినేషన్లను వార్త 3లో

మాట్లాడుతున్న జెసి నారపురెడ్డి మౌర్య

నీటి సమస్య జఠిలం

- నెలలో 20 రోజులైనా అందని నీరు
- ఆస్పరిలో నీటి కోసం పుట్టెడు కష్టాలు
- ఫిల్టర్ వాటర్, ట్యాంకర్లతో కొనుక్కుని తాగుతున్న ప్రజలు
- అధికారుల దృష్టికి తీసుకెళ్లినా పట్టించుకోని వైనం

నీటి కోసం ఇబ్బందులు పడుతున్న ప్రజలు

ప్రజాశక్తి - ఆస్పరి

మేజర్ పంచాయతీ ఆస్పరిలో తాగునీటి సమస్య జఠిలంగా మారింది. నీటి కోసం ప్రజలు పుట్టెడు కష్టాలు పడుతున్నారు. గత మూడు నెలలుగా నీటి సమస్య తీవ్రం కావడంతో ప్రజలు పడుతున్న తిప్పలు వర్ణణాతీతం. అధికారుల దృష్టికి తీసుకెళ్లినా పట్టించుకోవడం లేదు. ఫిల్టర్ వాటర్, ట్యాంకర్లతో కొనుక్కుని నీటిని తాగుతున్న పరిస్థితి ఉంది.

ఆస్పరిలో మేజర్ పంచాయతీలో 15, 20 రోజులకోసారి నీటిని సరఫరా చేస్తున్నారు. దీంతో ఎద్దుల బండ్లు, మోటార్ బైక్, సైకిల్, ఆటో ఉన్న వారు స్థానిక గాంధీ పార్కు వద్ద గుమ్మిల దగ్గరకు వెళ్లి నీరు తెచ్చుకుంటున్నారు. గత్యంతరం లేక ప్రజలు ఫిల్టర్ వాటర్ ఒక్క బిందె రూ.7, ట్యాంకర్ రూ.800 పెట్టి కొనుక్కుని తాగాల్సిన పరిస్థితి ఏర్పడింది. గ్రామంలో 11 చేతి పంపులు వార్త 3లో

నేడు నామినేషన్లకు ఆఖరి గడువు

- నామినేషన్లు దాఖలు చేసిన ప్రధాన పార్టీల అభ్యర్థులు

ప్రజాశక్తి-కర్నూలు కలెక్టరేట్/నంద్యాల కలెక్టరేట్

కర్నూలు పార్లమెంటు పరిధిలో ఎంపీ స్థానాలకు 13, ఎమ్మెల్యే స్థానాలకు 23 నామినేషన్లు దాఖలయ్యాయి. నంద్యాల పార్లమెంటు పరిధిలో ఎంపీకి 12 మంది అభ్యర్థులు, అసెంబ్లీ నియోజకవర్గాలకు 62 మంది అభ్యర్థులు తమ నామినేషన్లు వేశారు. సార్వత్రిక ఎన్నికల నేపథ్యంలో నామినేషన్ల దరఖాస్తు గడువు గురువారం నాటికి ముగుస్తుంది. ఇప్పటికే ప్రధాన పార్టీల తరఫున బరిలో నిలిచినటువంటి అభ్యర్థులు బుధవారం వార్త 3లో

నామినేషన్ పత్రాలు అందజేస్తున్న టిడిపి డోన్ ఎమ్మెల్యే అభ్యర్థి కోట్ల జయసూర్యప్రకాష్‌రెడ్డి

పత్రాలు అందజేస్తున్న వైసిపి నంద్యాల ఎంపీ అభ్యర్థి పోచ బ్రహ్మానందరెడ్డి

నామినేషన్ పత్రాలు అందజేస్తున్న వైసిపి కర్నూలు ఎంపీ అభ్యర్థి బివై.రామయ్య

నామినేషన్ పత్రాలు అందజేస్తున్న వైసిపి మంత్రాలయం ఎమ్మెల్యే అభ్యర్థి బాలనాగిరెడ్డి

పత్రాలు అందజేస్తున్న టిడిపి పాణ్యం ఎమ్మెల్యే అభ్యర్థి గౌరు చరితారెడ్డి

నామినేషన్ పత్రాలు అందజేస్తున్న వైసిపి నందికొట్కూరు ఎమ్మెల్యే అభ్యర్థి ధారా సుధీర్

నామినేషన్ పత్రాలు అందజేస్తున్న వైసిపి ఆళ్లగడ్డ ఎమ్మెల్యే అభ్యర్థి గంగుల బ్రిజేంద్రారెడ్డి

నామినేషన్ పత్రాలు అందజేస్తున్న వైసిపి బనగానపల్లె ఎమ్మెల్యే అభ్యర్థి కాటసాని రామిరెడ్డి

సిబ్బంది అప్రమత్తంగా ఉండాలి

ఫ్యాక్షన్ గ్రామాల పికెటింగ్, సమస్యాత్మక పోలింగ్ కేంద్రాల తనిఖీ

ప్రజాశక్తి-వెల్దుర్తి : ఎన్నికలు సమీపిస్తున్నందున ప్రశాంత వాతావరణంలో సార్వత్రిక ఎన్నికలు నిర్వహించడమే లక్ష్యంగా కర్నూలు జిల్లా ఎస్‌పి జి. కృష్ణకాంత్ వెల్దుర్తి పోలీసుస్టేషన్ పరిధిలోని ఫ్యాక్షన్ గ్రామాల పికెటింగ్, సమస్యాత్మక పోలింగ్ కేంద్రాలను బుధవారం పరిశీలించారు. ఇందులో భాగంగా వెల్దుర్తి పోలీసుస్టేషన్ పరిధిలోని ఫ్యాక్షన్ గ్రామాల పికెట్లు , సమస్యాత్మక పోలింగ్ కేంద్రాలైనా ఫ్యాక్షన్ కేటగిరి -1 గ్రామమైన చెరుకులపాడు, ఫ్యాక్షన్ కేటగిరి -4 గ్రామామైన మల్లెపల్లె గ్రామాలను జిల్లా ఎస్పీ జి. కృష్ణకాంత్ పరిశీలించారు. అక్కడ భద్రత ఏర్పాట్లను సమీక్షించారు. గ్రామాలకు ఏవరైనా కొత్త వ్యక్తులు వస్తే ఎప్పటికప్పుడు సమాచారాన్ని సేకరించి పోలీసు అధికారులకు తెలియజేయాలి. అప్రమత్తంగా ఉండాలి. గస్తీ విధులు పటిష్టంగా ఉండాలి. గ్రామంలో ప్రస్తుతమున్న పరిస్థితులను, స్థితిగతులను, పోలింగ్ సమయంలో ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా చేపట్టాల్సిన భద్రత చర్యల గురించి జిల్లా ఎస్‌పి ఆరా తీశారు. మే13న జరిగే సార్వత్రిక ఎన్నికలలో ప్రజలు ప్రశాంత వాతావరణంలో ఓటు హక్కును స్వేచ్ఛగా, నిర్భయంగా వినియోగించుకునేలా గట్టి చర్యలు చేపట్టాలని తెలిపారు. ప్రశాంత వాతావరణంలో ఎన్నికలు జరిగే విధంగా అందరూ సహకరించాలని కోరారు. జిల్లా ఎస్‌పితో పాటు స్పెషల్ బ్రాంచ్ సిఐ శ్రీనివాస రెడ్డి , వెల్దుర్తి సర్కిల్ స్పెషల్ బ్రాంచ్ హెడ్ కానిస్టేబుల్ ఖాజా , ఫ్యాక్షన్ పికెట్ ల పోలీసులు ఉన్నారు.

కమనీయం కృష్ణదొడ్డికోన వెంకటేశ్వరుడి రథోత్సవం

ప్రజాశక్తి- సి బెళగల్

మండలంలోని కృష్ణదొడ్డిలో వెలసిన కోన వెంకటేశ్వరస్వామి రథోత్సవం బుధవారం తెల్లవారుజామున రమణీయంగా సాగింది. మండలంలోని గ్రామాల నుండి జిల్లా, రాష్ట్ర నలుమూలల నుండి భక్తులు, భక్తురాలు, సందర్శకులు మొక్కులు తీర్చుకొనేందుకు పోటెత్తారు.రెండో తిరుపతిగా ప్రసిద్ధి గాంచిన ఈ జాతరలో భక్తులను అదుపు చేసేందుకు ఎస్ఐ తిమ్మారెడ్డి సిబ్బందితో గట్టి చర్యలు చేపట్టారు. సర్పంచి రామాంజనేయులు, కార్యదర్శి వెంకటేశ్వర్లు తాగునీటి సమస్య రాకుండా క్షేత్రస్థాయిలో చర్యలు చేపట్టారు.

రోడ్డు ప్రమాదంలో విలేకరి మృతి

ప్రజాశక్తి - వెల్దుర్తి

వెల్దుర్తి 44 వ జాతీయ రహదారిలో బుధవారం సాయంత్రం హైవేలో మోటార్ బైక్ పై వెళ్తుండగా తమిళనాడుకు చెందిన లారీ తగిలి బెస్త నరేష్ (38), రామాంజనేయులు (45)కు తీవ్ర గాయాలయ్యాయి. స్థానికులు నేషనల్ హైవే అంబులెన్స్‌లో కర్నూలు ప్రభుత్వాసుపత్రికి తరలించారు. అప్పటికే నరేష్ మరణించినట్లు డాక్టర్లు ధ్రువీకరించారు. ఇంకొక వ్యక్తి రామాంజనేయులుకు కాలు విరిగినట్లు డాక్టర్లు చెప్పారు. బెస్త నరేష్ చాలాకాలంగా వెల్దుర్తిలో ప్రజాశక్తి విలేకరిగా సేవలందించాడు. ఆయనకు భార్య ఇద్దరు పిల్లలు ఉన్నారు.

ప్రతి ఎకరాకు సాగునీరు అందిస్తాం

కెఇశ్యాంబాబు నామినేషన్‌లో మాజీ డిప్యూటీ సిఎం కృష్ణమూర్తి

ప్రజాశక్తి-పత్తికొండ

పత్తికొండ నియోజకవర్గం లోని ప్రతి ఎకరాకు సాగునీరు, ప్రజలకు తాగునీరు అందిస్తామని తెలుగుదేశం పార్టీ మాజీ డిప్యూటీ సిఎం కెఇ.కృష్ణమూర్తి పేర్కొన్నారు. బుధవారం టిడిపి పత్తికొండ అసెంబ్లీ అభ్యర్థిగా కెఇ.శ్యాంబాబు పత్తికొండలో ఎన్‌టిఆర్ విగ్రహం నుండి గుత్తి సర్కిల్ వరకు ప్రదర్శన చేశారు.కెఇ.కృష్ణమూర్తి, కర్నూలు పార్లమెంట్ అభ్యర్థి బస్తిపాటి నాగరాజు పాల్గొన్నారు. కృష్ణమూర్తి మాట్లాడుతూ తెలుగుదేశం పార్టీ హయాంలో పత్తికొండ నియోజకవర్గంలోని 68 చెరువులకు నీళ్ల నింపే కార్యక్రమాన్ని 80 శాతం పూర్తి చేశామని అన్నారు. 20 శాతం స్థానిక ఎమ్మెల్యే శ్రీదేవి పూర్తి చేయకుండా రైతులను గాలికి వదిలేసిందన్నారు. ఎమ్మెల్యే శ్రీదేవి మద్యం, ఇసుక మాఫియా భూకబ్జాలకు పాల్పడుతున్నారని ఆరోపించారు. ఎమ్మెల్యే మనకొద్దని అన్నారు. అభివృద్ధి కోసం పాటుపడే వ్యక్తిని గెలిపించుకోవాల్సిన అవసరం ఉందన్నారు. 2024 సార్వత్రిక ఎన్నికలలో నా కుమారుడిని ఎమ్మెల్యేగా గెలిచిన వెంటనే ప్రతి ఎకరాకు సాగునీరు, ఇంటింటికి తాగునీరు అందిస్తామని అన్నారు. పత్తికొండలో ఐటిఐ, పాలిటెక్నిక్ కళాశాలలను ఏర్పాటు చేస్తామని అన్నారు. ఉద్యోగ ఉపాధి కల్పన లేక నిరుద్యోగులు ఎంతోమంది ఉన్నారని ఆవేదన వ్యక్తం చేశారు. రాష్ట్రానికి చంద్రబాబుని ముఖ్యమంత్రి చేసుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉందని అన్నారు. మే 13న జరగబోయే ఎన్నికలలో కర్నూలు పార్లమెంటు అభ్యర్థిగా బస్తి పార్టీ నాగరాజుకు, అసెంబ్లీ అభ్యర్థిగా కెఇ.శ్యాంబాబుకు సైకిల్ గుర్తుపై ఓటు వేసి అధిక మెజార్టీతో గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో అసెంబ్లీ అభ్యర్థి కెఇ.శ్యాంబాబు, కర్నూలు మాజీ జెడ్పిటిసి బత్తిని వెంకటరాముడు, తుగ్గలి నాగేంద్ర, తెలుగు యువత అధికార ప్రతినిధి బత్తిని లోకనాథ్, టిఎన్‌టియుసి రాష్ట్ర కార్యదర్శి అశోక్ కుమార్ , పత్తికొండ తుగ్గలి క్రిష్ణగిరి వెల్దుర్తి మద్దికేర టిడిపి నాయకులు తదితరులు పాల్గొన్నారు

ప్రత్యేక వాహనంలో నామినేషన్ వేయడానికి వెళ్తున్న కెఇ.శ్యాంబాబు

ఎంపి సహా ఏడు అసెంబ్లీ స్థానాల్లో గెలుస్తాం

వైసిపి కర్నూలు ఎంపి అభ్యర్థి బివై. రామయ్య

ప్రజాశక్తి-కర్నూలు క్రైమ్ : సార్వత్రిక ఎన్నికల్లో కర్నూలు లోక్‌సభతో పార్లమెంటులోని ఏడు అసెంబ్లీ స్థానాల్లో విజయఢంకా మోగిస్తామని వైసిపి కర్నూలు ఎంపి అభ్యర్థి బివై.రామయ్య, రీజనల్ కోఆర్డినేటర్, ఎమ్మెల్సీ రామసుబ్బారెడ్డి అన్నారు. బుధవారం కలెక్టరేట్‌లోని ఆర్‌ఒ కార్యాలయంలో నామినేషన్ దాఖలు చేశారు. అంతకుముందు బివై.రామయ్య కార్యాలయంలో సర్వమత ప్రార్థనలు నిర్వహించి, ఆశీస్సులు తీసుకున్నారు. బివై. రామయ్య, రామసుబ్బారెడ్డి మాట్లాడుతూ ఐదేళ్ల పాటు సాగిన జనరంజక పాలనలో సంక్షేమం, అభివృద్ధికి సిఎం వైయస్ జగన్ అత్యంత ప్రాధాన్యత ఇచ్చారని, ఫలితంగా పేదరిక ఆర్థికాభివృద్ధి చెందారన్నారు. ఈ అద్భుత పాలననే తమ ప్రచార అస్త్రాలు అని పేర్కొన్నారు. జగన్ మాట ఇచ్చాడంటే తప్పడని ప్రజలకు దృఢమైన విశ్వాసం ఉందని, అందుకే వైసిపి మ్యానిఫెస్టో కోసం పేదవర్గాల ప్రజలు ఎదురు చూస్తున్నారని పేర్కొన్నారు. జిల్లా అధ్యక్షులు సిట్ర సత్యనారాయణమ్మ మాట్లాడుతూ ముఖ్యమంత్రి వైయస్ జగన్ బడుగుబలహీన వర్గాల అభ్యున్నతికి ఎంతగానో కృషి చేశారని, ఫలితంగా వారంతా రాజ్యాధికారాన్ని అనుభవిస్తున్నారని కొనియాడారు. బడుగు బలహీన వర్గాల ప్రజలు ముఖ్యమంత్రికి ఇప్పుడు తోడుగా నిలబడతారన్నారు. కర్నూలు జిల్లాను మరోసారి వైసిపి క్లీన్ స్వీప్ చేస్తుందని, అందులో ఏమాత్రం సందేహం లేదని ధీమా వ్యక్తంచేశారు.

వైసిపి ప్రచారానికి విశేష ఆదరణ

ప్రజాశక్తి-కర్నూలు రూరల్

కర్నూలు మండలంలోని దిన్నెదేవర పాడు గ్రామపంచాయతీ సంబంధించిన అంబేద్కర్ నగర్ లో ఇంటింటికి ప్రచారం నిర్వహించి వైసిపి కోడుమూరు ఎమ్మెల్యే అభ్యర్థి డాక్టర్ ఆదిమూలపు సతీష్‌ను, ఎంపీ అభ్యర్థి బివై రామయ్యకు ఓట్లు వేసి గెలించాలని కుడా చైర్మన్ కోట్ల హర్షవర్ధన్ రెడ్డి, మాజీ ఎమ్మెల్యే కొత్తకోట ప్రకాష్ రెడ్డి కోరారు. ఈ సందర్భంగా ఓటర్లంతా బాగా ఆలోచించి ప్రజలకు మంచి చేసిన జగన్ పంపించిన అభ్యర్థులకు ఓట్లు వేసి భారీ మెజారిటీతో గెలిపించి అభివృద్ధిలో భాగస్వాములు కావాలని కోరారు. చంద్రబాబు తనకూటమి చేస్తున్న కుట్రలు ప్రజలంతా గమనించి వారికి తగిన బుద్ధి చెప్పాలని పిలుపునిచ్చారు. జగన్ అన్న చేసిన పథకాల గురించి సంక్షేమ అభివృద్ధి గురించి ప్రజలకు వివరించారు. కోడుమూరు నియోజకవర్గ అభివృద్ధికి తాము కట్టుబడి ఉన్నామని, గెలిచిన వెంటనే నియోజకవర్గంలో నీటి, రోడ్ల సమస్య లేకుండా పరిష్కారం చూపుతామన్నారు. రానున్న మే13 న జరిగే ఎలక్షన్ లో ఫ్యాన్ గుర్తుకు ఓటువేయాలన్నారు. జడ్‌పిటిసి ప్రసన్న కుమార్, వైస్ ఎంపిపి నెహేమియా, మాజీ సర్పంచి భాస్కర్ రెడ్డి, రాష్ట్ర రైతు విభాగం కార్యదర్శి శ్రీనివాసరెడ్డి, సింగిల్ విండ్ ప్రెసిడెంట్లు శేషి రెడ్డి, అమర్నాథ్ రెడ్డి, వైఎస్ఆర్ జిల్లా కార్యదర్శి ఎదురూరు వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.

ప్రచారంలో డాక్టర్ ఆదిమూలపు సతీష్

ఎన్నికల ప్రవర్తన నియమావళిపై అవగాహన

ప్రజాశక్తి-కర్నూలు కార్పొరేషన్.

కర్నూలు అసెంబ్లీ నియోజకవర్గ రిటర్నింగ్ అధికారి ఎ.భార్గవ్ తేజ బుధవారం స్థానిక నగరపాలక సంస్థ కార్యాలయంలో ఎన్నికల ప్రవర్తనా నియమావళి, ఫ్లయింగ్ స్క్వాడ్, స్టాటిక్ సర్వేయిలెన్స్, వీడియో సర్వేయిలెన్స్ బృందాలతో సమావేశమయ్యారు. ఎప్పటికప్పుడు నగరంలోకి ప్రవేశించే వాహనాలను క్షుణ్ణంగా తనిఖీ చెయ్యాలని, ఓటర్లను ప్రలోభానికి గురి చేసే డబ్బు, మద్యం, ఇతర వస్తువుల రవాణాపై పటిష్టమైన నిఘా ఉంచాలని ఆదేశించారు. ఎన్నికలు పూర్తయ్యే వరకు రేయింబవళ్ళు అప్రమత్తంగా విధులు నిర్వహించాలని స్పష్టం చేశారు. నగర సరిహద్దులు , ప్రధాన రహదారులపై గట్టి నిఘా ఉంచి అనుమానాస్పద వాహనాలను, వ్యక్తులను నిశితంగా పరిశీలించి ఎప్పటికప్పుడు నివేదికలు అందచెయ్యాలని సూచించారు. నియోజకవర్గ ఎన్నికల ప్రవర్తనా నియమావళి నోడల్ అధికారి రంగస్వామి , టౌన్ ప్లానింగ్ ఇంచార్జి డెప్యూటీ సిటీ ప్లానర్ సంధ్య తదితరులు పాల్గొన్నారు.

వైసిపిని ఓడించకపోతే రాష్ట్రానికి భవిష్యత్తు లేదు

అట్టహాసంగా బొగ్గుల దస్తగిరి నామినేషన్

ప్రజాశక్తి కర్నూలు క్రైమ్

రాష్ట్రంలో అరాచక పాలన కొనసాగుతుందని దాన్ని ఓడించకపోతే రాష్ట్రానికి భవిష్యత్తు లేదని కోడుమూరు ఎమ్మెల్యే టిడిపి అభ్యర్థి బొగ్గుల దస్తగిరి, టిడిపి సీనియర్ నాయకులు డి విష్ణువర్దన్ రెడ్డి అన్నారు. బుధవారం కర్నూలు నగరంలో ఆయన తన నామినేషన్ కార్యక్రమాన్ని అట్టహాసంగా నిర్వహించారు. ఈ సందర్భంగా నగరంలో భారీ ఎత్తున ర్యాలీని నిర్వహించారు. కర్నూల్ నగరంలోని స్థానిక శ్రీనివాస్ నగర్ లోని విష్ణువర్ధన్ రెడ్డి ఇంటి వద్ద నుంచి ఈ ర్యాలీని ప్రారంభించి కర్నూలు ఆర్డీఓ కార్యాలయం వరకు కొనసాగింది. అక్కడ ఆయన తన నామినేషన్ పత్రాలను విష్ణువర్ధన్ రెడ్డితో పాటు మరికొంతమందితో కలిసి ఎన్నికల రిటర్నింగ్ అధికారి శేషిరెడ్డికి సమర్పించారు. వారు మాట్లాడుతూ... వివిధ గ్రామాల నుంచి పరిధిలో తండోపతండాలుగా జనం తరలివచ్చారంటే ఇది తన గొప్పతనం కాదని కేవలం ప్రజల్లో తన పట్ల ప్రజలు ఏర్పరచుకున్న అభిమానం మాత్రమేనని విష్ణువర్ధన్ రెడ్డి అన్నారు. రాష్ట్రంలో ప్రజాస్వామ్య పాలనకు బదులుగా అరాచక పాలన కొనసాగుతుందన్నారు. అధికారం ప్రజలను ఆదరించడానికి తప్ప ఆధిపత్యం చెలాయించడానికి కాదన్నారు. జగన్మోహన్ రెడ్డి రాక్షస పాలనను రాష్ట్రంలో కొనసాగిస్తున్నారన్నారు. వైసిపి పాలనకు స్వస్తి పలకకపోతే రాష్ట్రానికి భవిష్యత్తు లేదన్నారు. చంద్రబాబు నాయుడు నేతృత్వంలోనే ఇంత ఆదరణ ప్రజల నుంచి తనకు లభిస్తుందని తప్పకుండా టిడిపిని గెలుస్తుందని విశ్వాసాన్ని వ్యక్తం చేశారు. బొగ్గుల దస్తగిరి మాట్లాడుతూ... జగన్మోహన్ రెడ్డి అవినీతి, అక్రమాలకు ప్రతీకగా నిలుస్తారన్నారు. రాష్ట్రంలో ల్యాండ్, సాండ్ మద్యం మాఫియా రాజ్యమేలుతోందన్నారు. దళితులకు మైనార్టీలకు భద్రత లేకుండా పోయిందన్నారు. చంద్రబాబు వస్తేనే నిరుద్యోగులకు జాబు లభిస్తుందని అన్నారు. భారీ ఎత్తున ఓట్లు వేసి తనను గెలిపిస్తే నియోజకవర్గ అభివృద్ధికి తన వంతు సంపూర్ణంగా కృషి చేస్తానని చెప్పారు. టిడిపి గెలుపు తథ్యమని ఈ ప్రజా జనవాహిని తెలుపుతోందని, నామినేషన్ కార్యక్రమానికి వచ్చిన ప్రజానీకానికి అందరికీ కృతజ్ఞతలు తెలిపారు.

నేడు నామినేషన్లకు ఆఖరి గడువు

మొదటి పేజీ తరువాయి...

నామినేషన్లు దాఖలు చేశారు. కర్నూలు పార్లమెంటు స్థానానికి 13 నామినేషన్లు దాఖలు చేశారు. అసెంబ్లీ నియోజకవర్గాలకు 23 నామినేషన్లు దాఖలు అయ్యాయి. కర్నూలు పార్లమెంటు స్థానానికి వైసిపి తరపున బివై రామయ్య, ఎస్‌డిపిఐ తరపున అమీర్ మాన్యా, నేషనల్ కాంగ్రెస్ పార్టీ తరపున సయ్యద్ ముర్షద్ ఫిర్, ఇండియన్ నేషనల్ కాంగ్రెస్ పార్టీ తరపున సయ్యద్ నవీద్, స్వతంత్ర అభ్యర్థులుగా బంగివర ప్రసాద్, . కోడిపుంజుల పద్మ, రెడ్డి పోగు ప్రవీణ్ కుమార్, సీతమ్మ, జై భారత్ పార్టీ తరపున శ్రీధర్, బిఎస్‌పి తరపున మంచాల లక్ష్మీనారాయణ, అన్న వైఎస్‌ఆర్ కాంగ్రెస్ పార్టీ తరపున అబ్దుల్ సత్తార్, భారత చైతన్య యువజన పార్టీ తరపున వాల్మీకి అర్జున్, లిబర్షన్ కాంగ్రెస్ పార్టీ అమత్ కుమార్, ఇండియా ప్రజాబంధు పార్టీ తరపున మల్లెపురాజు, పాణ్యం నియోజకవర్గానికి సిపిఎం తరపున డి గౌస్ దేశాయ్ టిడిపి తరపున గౌరు చరిత రెడ్డి, బిఎస్‌పి తరపున రామసేషయ్య, అన్న వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ తరపున దూదేకుల హారు న్, జై భారత్ పార్టీ తరపున రఘురాంరెడ్డి, ఆంధ్ర రాష్ట్ర ప్రజా సమితి తరపున కష్ణమాచారి సూపర్ రేంజర్స్ పార్టీ తరపున బొగ్గుల మహేంద్ర బాబు, నామినేషన్లు వేశారు. కర్నూలు అసెంబ్లీ నియోజకవర్గానికి వైఎస్‌ఆర్ కాంగ్రెస్ పార్టీ తరపున ఇంతియాజ్ స్వతంత్ర అభ్యర్థులుగా రవికుమార్ శ్రీనివాసరావు బేగం సయ్యద్, భరత్ కుమార్ షేక్ ఇంతియాజ్ చంద్రశేఖర్ రెడ్డి, భరత్ అన్న వైఎస్‌ఆర్ కాంగ్రెస్ పార్టీ తరపున అబ్దుల్ సత్తార్ నామినేషన్లు వేశారు. పత్తికొండకు తెలుగుదేశం పార్టీ తరపున కేఏ శ్యాంబాబు కేఈ రాంబాబు స్వతంత్ర అభ్యర్థిగా మూడింటి రాజు, కోడుమూరుకు టిడిపి తరపున బొగ్గుల దస్తగిరి, సుధారాణి కాంగ్రెస్ పార్టీ తరపున పి మురళీకష్ణ బీఎస్పీ తరపున జయరాజు నామినేషన్లు వేశారు. ఎమ్మిగనూరుకు కాంగ్రెస్ పార్టీ తరపున ఖాసిం వలిస్వతంత్ర అభ్యర్థులుగా విజయలక్ష్మి రాజశేఖర్ నామినేషన్లు వేశారు. మంత్రాలయం కు వైఎస్‌ఆర్ కాంగ్రెస్ పార్టీ తరపున వై బాలనాగిరెడ్డి వై సీతారామరెడ్డి స్వతంత్ర అభ్యర్థులుగా వై యశోదమ్మ , చిరంజీవి, జమ్మన్న, రామకష్ణారెడ్డి , టిడిపి తరపున రాఘవేంద్రారెడ్డి కాంగ్రెస్ పార్టీ తరపున మురళీకష్ణరాజు , నామినేషన్లు వేశారు. ఆదోని నియోజకవర్గం జై భీమ్ పార్టీ తరపున రంగన్న కాంగ్రెస్ పార్టీ తరపున రమేష్, వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ తరపున వై జయ మనోజ్ రెడ్డి, బిజెపి పార్థసారథి స్వతంత్ర అభ్యర్థిగా దస్తగిరి నామినేషన్లు వేశారు. ఆలూరుకు టిడిపి తరపున వీరభద్ర గౌడ్ . కాంగ్రెస్ పార్టీ తరపున నవీన్ కిషోర్, స్వతంత్ర అభ్యర్థులుగా ఆంజనేయులు రంగస్వామి కావలి, జై భారత్ పార్టీ తరపున షేక్షావలి, కాంగ్రెస్ పార్టీ తరపున అమనుల్లా నామినేషన్లు వేశారు. నంద్యాల జిల్లా నుంచి ఆరో రోజు దాదాపు 74 మంది అభ్యర్థులు నామినేషన్లు దాఖలు చేశారు. పార్లమెంట్ నియోజకవర్గానికి 12 మంది, అసెంబ్లీ నియోజకవర్గాలకు 62 మంది అభ్యర్థులు నామినేషన్ పత్రాలను సమర్పించారని జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ డాక్టర్ కె.శ్రీనివాసులు ఓ ప్రకటనలో తెలిపారు. నంద్యాల పార్లమెంట్ నియోజకవర్గానికి వైసిపి తరపున పోచ బ్రహ్మానంద రెడ్డి, నీతి నిజాయితీ పార్టీ తరపున కె.రామకృష్ణారెడ్డి, స్వతంత్ర అభ్యర్థులుగా డి.స్వామి నాయక్, బి.శ్రీనివాసులు, వి.మధుసూదన్ రెడ్డి, ఐబి.ఫక్కీ రెడ్డి, బీసీ.రామనాథరెడ్డి, బీఎస్పీ తరపున చిన్న మౌలాలి, టిడిపి తరపున బైరెడ్డి శబరి, కాంగ్రెస్ తరపున జె.లక్ష్మీ నరసింహ యాదవ్, సమాజ్ వాది పార్టీ తరపున సి.పాండురంగ యాదవ్, మహ్మద్ అత్తావుల్లా ఖాన్, ఆళ్లగడ్డ అసెంబ్లీ నియోజకవర్గం నుంచి వైసిపి తరపున గంగుల బ్రిజేంద్ర రెడ్డి, (రెండు సెట్లు) వైసిపి తరపున సారిక గంగుల, జై భీమ్‌రావు భారత్ పార్టీ నుంచి ధారా శేఖర్, కాంగ్రెస్ పార్టీ నుంచి చాకలి పుల్లయ్య నామినేషన్ దాఖలు చేశారు. శ్రీశైలం అసెంబ్లీ నియోజకవర్గం నుంచి సమాజ్ వాదీ పార్టీ తరపున వై.మధు, స్వతంత్ర అభ్యర్థులుగా ఈశ్వర్ రెడ్డి, బి.కుమార్ జయ కుమార్ స్వామి, ఎం.నాగ మల్లికార్జున రెడ్డి, టిడిపి తరపున బుడ్డా రాజశేఖర్ రెడ్డి, నేషనల్ మహాసభ పార్టీ తరపున జి.మల్లికార్జున, సోషల్ డెమోక్రటిక్ పార్టీ ఆఫ్ ఇండియా తరపున ఎన్.మహ్మద్ యూనిస్, నవభారత్ నిర్మాణ సేవా పార్టీ తరపున కె.మధు గౌడ్, జై భీమ్ రావు భారత్ పార్టీ తరపున ఎం.సుస్మిత నామినేషన్ దాఖలు చేశారు. నందికొట్కూరు అసెంబ్లీ నియోజకవర్గం నుంచి వైసిపి తరపున ధారా సుధీర్ (రెండు సెట్లు), టిడిపి తరపున జి.జయసూర్య, (మూడు సెట్లు), కాంగ్రెస్ తరపున టి.నాగరాజు, స్వతంత్ర అభ్యర్థిగా ఎం.నాగలింగం, టిడిపి తరపున బండి జయరాజు, కాంగ్రెస్ తరపున తోగూరు ఆర్థర్ (రెండు సెట్లు) నామినేషన్లు దాఖలు చేశారు. నంద్యాల అసెంబ్లీ నియోజకవర్గం నుంచి కాంగ్రెస్ పార్టీ తరపున గోకుల కృష్ణారెడ్డి, వైసిపి తరుపున శిల్పా రవిచంద్ర కిషోర్ రెడ్డి, వైసిపి నుంచి ఎస్.చంద్రమోహన్ రెడ్డి, సమాజ్ వాదీ పార్టీ నుంచి షేక్ ఫరిదాబి, (రెండు సెట్లు), స్వతంత్ర అభ్యర్థులుగా కవి విక్రమ్ బాబు, పి.చిన్న రాజు, షేక్ రియాజ్, టిడిపి తరుపున ఎన్ఎండి.ఫరూక్, నవ భారత నిర్మాణ సేవా పార్టీ తరుపున కె.ఆదినారాయణ రెడ్డి, భారత చైతన్య యువజన పార్టీ తరుపున సి.సుధాకర్, నవరంగ్ కాంగ్రెస్ పార్టీ తరుపున షేక్ బాబా ఫక్రుద్దీన్, సోషల్ డెమోక్రటిక్ పార్టీ ఆఫ్ ఇండియా తరుపున షేక్ మొహమ్మద్ ఫాజిల్, జై భీమ్ రావు భారత్ పార్టీ తరుపున కెసి.చెన్నయ్య నామినేషన్లు దాఖలు చేశారు. బనగానపల్లె అసెంబ్లీ నియోజకవర్గం నుంచి వైసిపి తరపున కాటసాని రామిరెడ్డి, వైసిపి నుంచి కాటసాని జయమ్మ, టిడిపి తరుపున బీసీ.జనార్ధన్ రెడ్డి, కాంగ్రెస్ తరుపున జి.పుల్లయ్య, స్వతంత్ర అభ్యర్థులుగా అంబటి రవికుమార్ రెడ్డి, ఆకుల వెంకట నాగిరెడ్డి, అందనం దేవరాజు, కప్పేట వెంకట శివారెడ్డి, ఎల్లాల రామచంద్రారెడ్డి, తలారి వెంకట శ్రీనివాసులు, ఈడిగ గురు ప్రదీప్ నామినేషన్లు దాఖలు చేశారు. డోన్ అసెంబ్లీ నియోజకవర్గం నుంచి టిడిపి తరుపున కోట్ల జయ సూర్య ప్రకాష్ రెడ్డి, కోట్ల సుజాతమ్మ, స్వతంత్ర అభ్యర్థులుగా ఆవుల మహేష్, జరదొడ్డి చిన్న జయరాముడు, బిఎంబి.కృష్ణ ప్రసాద్, కొనికంటి శ్రీనివాస్ రెడ్డి, చెన్నా రెడ్డి గారి శేషాచలం రెడ్డి, మెట్టు వెంకటేశ్వర రెడ్డి, బోరెడ్డి రామచంద్రారెడ్డి, బి.మద్దిలేటి, పోలూరు నాగేంద్రబాబు, వైసిపి తరుపున బుగ్గన రాజేంద్రనాథ్, కాంగ్రెస్ పార్టీ తరుపున డాక్టర్ గార్లపాటి మద్దిలేటి స్వామి నామినేషన్లు దాఖలు చేశారు.

26న నామినేషన్ల పరిశీలన

మొదటి పేజీ తరువాయి...

ఈనెల 26న ఉ.11గం.ల నుంచి మ.3గం.ల వరకు స్క్రూటినీ చేస్తామన్నారు. అప్పుడు అభ్యర్థి , అభ్యర్థిని ప్రతిపాదించిన వ్యక్తి అందుబాటులో ఉండాలన్నారు. ఏప్రిల్ 29న నామినేషన్లు ఉపసంహరించుకునే అవకాశం ఉంటుందన్నారు. ఇవిఎం కామిషనింగ్ మే 2వ తేది నుంచి మే 5వ తేది వరకు జరుగుతుందన్నారు. ఆ సమయంలో కూడా రాజకీయ పార్టీ ప్రతినిధులు అందుబాటులో ఉండాలన్నారు. హోమ్ ఓటింగ్ సంబంధించి పాణ్యం నియోజకవర్గంలో ఇప్పటి వరకు 159 దరఖాస్తులు వచ్చాయని, అదే విధంగా పోస్టల్ బ్యాలెట్‌కు సంబంధించి సుమారు 4600 వరకు దరఖాస్తులు వచ్చాయని అందుకు సంబంధించిన ఫెసిలిటేషన్ సెంటర్‌ను ప్రభుత్వ బాలురు పాఠశాల, బి.క్యాంపులో ఏర్పాటు చేయడం జరుగుతుందన్నారు. ప్రచారానికి సంబంధించిన అనుమతుల కోసం 48గం.ల ముందే సంబంధిత ఆర్ఒ, పోలీసు వారికి ముందస్తు సమాచారం అందజేయాలన్నారు. సిపిఎం జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు జి.రామకృష్ణ , టిడిపి, వైసిపి, బిఎస్‌పి పార్టీల ప్రతినిధులు పాల్గొన్నారు.

వీకర్ సెక్షన్ కాలనీ సమస్యలు పరిష్కరిస్తాం

మొదటి పేజీ తరువాయి...

2004లో సిపిఎం ఎమ్మెల్యేగా ఎంఎ.గఫూర్ ను గెలిపించడం వలన మంచినీటి సమస్య పరిష్కారం కోసం కృషి చేశారని, ఓవర్ హెడ్ ట్యాంకులు నిర్మించారని, పైప్ లైన్ ల ద్వారా నీటిని అందించే కషి చేశారన్నారు. నడవడానికి వీలు గానీ పద్ధతిలో ఉండే మట్టి రోడ్లను సిపి రోడ్లుగా మార్చిన ఘనత సిపిఎం పార్టీదే అన్నారు. ఆ తర్వాత గెలిచిన ఎమ్మెల్యేలు ప్రజల సమస్యలను గాలికి వదిలేసారని అన్నారు. నేటికీ రెండు రోజులకు, మూడు రోజులకు ఒకసారి నీళ్లు తాగవలసిన దుస్థితి ఉందని అన్నారు. దాదాపు 40 వేల జనాభా కలిగిన ఈ కాలనీల్లో కనీసం చనిపోతే పూడ్చడానికి స్మశాన వాటిక కూడా ఏర్పాటు చేయలేదని విమర్శించారు. ఈ ఎన్నికల్లో సిపిఎంను గెలిపిస్తే వీకర్ సెక్షన్ కాలనీ ప్రజలకు రోజు తాగేందుకు మంచినీరు, స్మశాన వాటికను ఏర్పాటు చేస్తామన్నారు. ప్రజల ఆస్తులు కబ్జా కాకుండా కాపాడుతామని హామీ ఇచ్చారు. 20 ఏళ్ల తర్వాత సిపిఎం పాణ్యం నియోజకవర్గంలో పోటీ చేయడం ఆనందంగా ఉందని ప్రజలు తెలిపారు. అడుగడుగునా పూలదండలు వేసి డి.గౌస్‌దేశాయ్ విజయానికి కృషి చేస్తామని ప్రజలు హామీ ఇచ్చారు. సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గసభ్యులు పిఎస్.రాధాకృష్ణ, పార్టీ నగర కార్యదర్శి టి.రాముడు, మాజీ కార్పొరేటర్ ఎన్ .అలివేలు, జిల్లా నాయకులు ఎండి.ఆనంద్‌బాబు, సి.గోవిందు, సి.గురుశేఖర్, టి.నరసింహ, లింగన్న, సిపిఐ నాయకులు అన్వర్ బాష, రహిమాన్, సిపిఎం నగర నాయకులు ఎం.భాస్కర్, షరీఫ్, అబ్దుల్ దేశాయ్, వెంక టేశ్వర్లు, పానుగంటి చంద్రయ్య, మునిస్వామి, ఎల్లాగువేరా, ఎన్‌జి.కృష్ణ, శేఖర్, శేషాద్రి, శంకర్, రియాజ్, వార్డు నాయకులు ఎస్.సత్యం. జమ్మన్న. జానీ, మద్దిలేటి, లక్ష్మీనారాయణ, రహిమాన్, ఐద్వా నాయకులు కెఎస్ పద్మ, రషీధా, అనసూయ, సరస్వతి పాల్గొన్నారు.

నీటి సమస్య జటిలం

మొదటి పేజీ తరువాయి...

ఉన్నాయి.

ఇందులో రెండు వర్షాకాలం మాత్రమే పని చేస్తున్నాయి. రెండు పంపులను వాడకంలోకి తీసుకొచ్చారు. 5 చేతిపంపులు ఎండిపోయాయి. గ్రామంలో 7వ వార్డు పోలీసు క్వార్టర్స్ కాలనీకి నెలరోజులైనా నీళ్లు రాక కాలనీవాసులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. ఆ వార్డుకు చొక్కనహళ్లి రోడ్డులోని శ్మశాన వాటిక దగ్గర ఉన్న బోరు నుంచి నీరు వచ్చేవి. ఆ బోరు నుంచి ఇటీవల సరఫరా చేయగా పూడు, దుర్వాసనతో నీరు రావడంతో ఆ నీటిని పట్టుకోలేకపోయారు. పంచాయతీ అధికారులు, సర్పంచి దృష్టికి తీసుకెళ్లినా 'చూద్దాం.. చేద్దాం' అని అంటారే తప్ప పట్టించుకోవడం లేదని ప్రజలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ప్రజలకు మౌలిక వసతులు కల్పిస్తామని, తాగునీటి సమస్యలు పరిష్కరిస్తామని పాలకులు ఆర్భాటంగా హామీలు ఇచ్చినప్పటికీ ఆచరణలో మాత్రం అమలు కావడం లేదు. ఆస్పరిలో దాదాపు 2 వేల కుటుంబాలు ఉన్నాయి. 2011 లెక్కల ప్రకారం 7,263 మంది జనాభా నివసిస్తున్నారు. 5,765 మంది ఓటర్లు ఉన్నారు. ఈ గ్రామానికి ప్రధానంగా ఆదోని మండలం నాగనాథనహళ్లి గ్రామం నుంచి ఉమ్మడి రాష్ట్రాల భూగర్భ జలాల శాఖ మాజీ మంత్రి మూలింటి మారెప్ప తెచ్చిన పైపులైన్ ద్వారా ఆదోని మండలంలోని ఆరు గ్రామాలు, ఆస్పరి మండలంలోని తొమ్మిది గ్రామాలకు నీళ్లు వస్తున్నాయి. ఆయన నాగనాథనహళ్లి నుంచి తెచ్చిన నీరే ఆస్పరి మండలానికి తాగునీరు. లేకపోతే తాగడానికి నీళ్లు లేక ప్రజలు చాలా ఇబ్బంది పడే వారు.

నీటి వ్యాపారులకు భలే గిరాకీ

గ్రామంలో నీటి సరఫరా అస్తవ్యస్తంగా మారడంతో నీటి వ్యాపారులకు గిరాకీ పెరిగింది. నీటిని సుదూర ప్రాంతాల నుంచి తెచ్చుకునేందుకు చేతకాని వారు నీటి వ్యాపారులతో బిందె రూ.7, ట్యాంకర్ రూ.800కి కొనుగోలు చేస్తున్నారు.

ట్యాంకర్ల ద్వారా నీటిని సరఫరా చేయాలి

- సిపిఎం మండల కార్యదర్శి హనుమంతు

గ్రామంలో నీటి ఎద్దడిని నివారించేందుకు పంచాయతీ అధికారులు ట్యాంకర్ల ద్వారా నీరు సరఫరా చేయాలి. రాబోయే రెండు నెలలు నీటి కష్టాలు ఎక్కువగా ఉంటాయి. 15, 20 రోజులకోసారి నీరు వదిలితే ఎలా. సంబంధిత అధికారులు గ్రామాల్లో నీటి సమస్య తలెత్తకుండా చర్యలు తీసుకోవాలి.

15 రోజులైనా నీరు రావడం లేదు

- కొల్లు జయలక్ష్మి, ఆస్పరి గ్రామం.

గ్రామంలో 15 రోజులైనా కుళాయిలకు నీరు రావడం లేదు. గుక్కెడు నీటి కోసం చాలా ఇబ్బంది పడుతున్నాం. కుళాయిలకు నీరు రాక ఫిల్టర్ నీరు బిందె రూ.7లకు కొనుక్కొని తాగుతున్నాం. అధికారులు, సర్పంచి పట్టించుకోవడం లేదు.

మహారాజశ్రీ కోవెలకుంట్ల జూనియర్ సివిల్ జడ్జి వారి కోర్టులో

O.S. No 83/2021

మూల శివారెడ్డి, S/o. పెద్ద వెంకటరెడ్డి,
వయస్సు 55 సం॥లు, వ్యాపారము వలన జీవనం,
కోటపాడు గ్రామం, కొలిమిగుండ్ల మండలం,
నంద్యాల జిల్లా. ... వాది

V/S

కంకర శివరామిరెడ్డి, S/o. పుల్లారెడ్డి,
వయస్సు 56 సం॥లు, వ్యాపారం వలన జీవనం,
పేరుసోముల గ్రామము, సంజామల మండలం,
నంద్యాల జిల్లా. ... ప్రతివాది

ప్రతివాదికి దావా సమన్లు

పై నెంబరు దావాలోని వాదికి ప్రతివాది అయిన మీ నుండి ప్రామిసరి నోటు బాకి మొత్తం రాగోరి మీపై దావా దాఖలు చేసి వున్నాడు. ప్రతివాది అయిన మీరు కోర్టు ద్వారా మరియు పోస్టు ద్వారా దావా సమన్లు పంపినప్పటికి మీరు తీసుకోనందున 04-05-2024వ తేదీన మీ హాజరు నిమిత్తం పై కోర్టు వారి ఎదుట ఉదయం 10-30 గం॥లకు స్వయంగా గాని వకీలు ద్వారా గాని హాజరయి ఆక్షేపణలు వున్న యెడల తెలుపుకొనవలయును లేని యెడల మీ పరోక్షమున దావాను తీర్మానించుదురు అని తెలియజేయడమైనది.

(కోర్టు వారి ఉత్తర్వుల మేరకు)

వాయిదా : 04-05-2024

G.C. **తిరుపతయ్య**
వాదితరపు న్యాయవాది,
కోవెలకుంట్ల. సెల్ : 9441114076

IN THE COURT OF THE I ADDITIONAL JUNIOR CIVIL JUDGE – KURNOOL

O.S.252/2023

Syed Fathima …… Plaintiff

- Vs-

Mohammed Ismail S/o. Mohammed Akbar Miah, age 59 years, Muslim, Business, H.No.15/81/A, Khadakpura Street, Kurnool. ..... Defendant

ప్రతివాదికి సమను

వాది, ప్రతివాది అయిన మీ మీద పై తెలిపిన కోర్టులో దావా దాఖలు చేసినారు. మీకు కోర్టు ద్వారా సమన్లు పంపినను మీరు సమన్లు తీసుకోనందున ఇందు మూలముగా మీకు తెలియజేయడేమమగా మీ హాజరు నిమిత్తము. పైన తెలిపిన కోర్టులో తేది.07.05.2024 పగలు గం.10:30ని. లకు. నాడు వాయిదా వున్నది. మీమీద వ్యాజ్యము తెచ్చినందువల్ల స్వతహాగాని లేక క్రమముగా సంగతులు తెలియజేయబడి వ్యాజ్యంలో చేసిన ముఖ్యమైన అన్ని ప్రశ్నలకు ప్రత్యుత్తరం చెప్పబడిన ప్లీడరు ద్వారా ప్రత్యుత్తరం చెప్పగలందులకు ఆజ్ఞాపించడమైనది. లేనిచో మీపరోక్షమున ఆవాజ్యము విమర్సచేసి తీర్మానించడమగునని మీకు తెలియజేయడమైనది.

కోర్టు వారి ఉత్తర్వు మేరకు

వాయిదా : 07.05.2024

సమయం ఉదయం గం॥ 10.30 ని॥లకు

ABDUL AZEEZ, Advocate,
H.No. D.No.41/473B1,
Opp: District Court, Kurnool - 518004,
Cell : 7842892275.

IN THE COURT OF THE JUNIOR CIVIL JUDGE, TADIPATRI

O.S.NO. 475/2022 I.A.NO. 747/2022

Between:

Nageswaramma @ V.Rakshita @ K.Nageswaramma ...PETITIONER

AND

Kamani Venkateswara Reddy died by L.R.S
1. Kamani Adi Lakshmi D1
2. Kamani Vishnuvardhan Reddy D2
3. Kamani Sai Teja D3 ...RESPONDENTS

TO,

1. Kamani Adi Lakshmi (R1), W/oK.Venkateswara Reddy, Harivaram (Village) Uyyalavada (Mandal) Kurnool (Dist)
2. K.Vishnuvardhan Reddy(R2) S/o.K.Venkateswara Reddy Harivaram (Village) Uyyalavada(Mandal)Kurnool (Dist)
3. K.Sai Teja(R3) S/o K.Venkateswara Reddy Harivaram(Village) Uyyalavada (Mandal) Kurnool (Dist)

పై అర్జీదారులు మీ పైన పై కోర్టులో తన ప్రాంసరి నోటు బాకి రాబట్టుకొను నిమిత్తం క్రింది షెడ్యూలు దాఖల ఆస్తిని సర్వే నెం 867 పైకి 0.35 సెంట్ల విస్తీర్ణం Situated in హరివరం గ్రామం, ఉయ్యలవాడ మండలం, కర్నూలు జిల్లా జప్తు చేసుకొని ఉన్నారు. ఇందుకు గాను మీ హాజరు నిమిత్తం 10-5-2024 వ తేదిన ఖుద్దున గాని వకీలు ద్వారా హాజరై మీ అభ్యంతరములు తెలుపుకొనవలయును. లేని యెడల మీ పరోక్షమున తీర్మానం చేయబడును.

SCHEDULE

The site situated in R.D of Nandyal S.R.D of Koilakuntla forming part of Harivaram (V), Uyyalavada (M), Kurnool (D) Land Patta No106

BOUNDARIES

East	: చెన్నకేశవ స్వామి భూమి
West	: రస్తా
North	: యస్.సి.వారి భూమి
South	: శింగాతల రామచంద్రా రెడ్డి భూమి

ఈ దిశలకు లోనైన 35Cm భూమి

P.Kondaih
Advocate for the petitioner/plaintiff
Cell No:9948238872

IN THE COURT OF THE JUNIOR CIVIL JUDGE, TADIPATRI

O.S NO. 475/2022

Between:

V.Nageswaramma @ V. Rakshita @ K.Nageswaramma, ...PLAINTIFFS

AND

Kamani Venkateswara Reddy died by L.R.S
1. Kamani Adi Lakshmi D1
2. Kamani Vishnuvardhan Reddy D2
3. Kamani Sai Teja D3 ...DEFENDANTS

TO,

1. Kamani Adi Lakshmi (D1) W/o K.Venkateswara Reddy Harivaram (Village) Uyyalavada (Mandal) Kurnool (Dist)
2. K. Vishnuvardhan Reddy (D2) S/o.K.Venkateswara Reddy Harivaram (Village) Uyyalavada (Mandal) Kurnool (Dist)
3. K.Sai Teja (D3) S/o K.Venkateswara Reddy Harivaram (Village) Uyyalavada (Mandal) Kurnool (Dist)

పై అర్జీదారులు మీ పైన పై కోర్టులో ప్రాంసరి నోటు బాకీ నిమిత్తం రాబట్టుటకు మీ పైన దావా దాఖలు చేసి ఉన్నారు. కావున మీ హాజరు నిమిత్తం 10-5-2024 వ తేదిన 10:30గం॥లకు పై కోర్టు నందు హాజరై మీ అభ్యంతరములు తెలుపుకొనవలయును. లేని యెడల మీ పరోక్షమున తీర్మానం చేయబడును

ఇట్లు
వాదిపరం వకీలు
పరిమి కొండయ్య
సెల్:9948238872

నా వల్ల ఏ ఒక్క రైతు నష్టపోయింటే నిరూపించండి

- రాజకీయాల నుండి తప్పుకుంటా
- అనవసరంగా ఆరోపణలు చేయడం కాదు
- నంద్యాల ఎంపీ పోచా బ్రహ్మానందరెడ్డి సవాల్
- నంద్యాల వైసిపి ఎంపీ అభ్యర్థిగా నామినేషన్ దాఖలు

మాట్లాడుతున్న ఎంపీ అభ్యర్థి పోచా బ్రహ్మానందరెడ్డి

ప్రజాశక్తి - నంద్యాల కలెక్టరేట్

'నా వల్ల ఏ ఒక్క రైతు నష్టపోయింటే నిరూపించాలి.. బైరెడ్డి రాజశేఖరరెడ్డి, నేను చేసేది రీసర్చ్.. మల్టీ కంపెనీలతో కలిసి ఉంటాం... నేను నేరుగా రైతులకు విత్తనాలు అమ్మను.. అనవసరంగా నా పైన ఆరోపణలు చేయడం మానుకోవాలి' అంటూ నంద్యాల వైసీపీ పార్లమెంట్ అభ్యర్థి, ఎంపీ పోచా బ్రహ్మానందరెడ్డి అన్నారు. బుధవారం పోచా బ్రహ్మానందరెడ్డి నంద్యాల పార్లమెంట్ స్థానానికి వైసీపీ అభ్యర్థిగా నామినేషన్ పత్రాలను ఎన్నికల రిటర్నింగ్ అధికారికి సమర్పించారు. అనంతరం ఆయన మీడియాతో మాట్లాడుతూ రైతులు తన వల్ల నష్టపోయినట్లు బైరెడ్డి రాజశేఖరరెడ్డి, బైరెడ్డి శబరిలు నిరూపిస్తే తాను రాజకీయాల నుండి తప్పుకుంటానని సవాల్ విసిరారు. శబరికి ఏమి తెలుసు వ్యవసాయం, సీడ్స్ గురించి అంటూ ఏద్దేవా చేశారు. తంగడంచ సీడ్స్ భూములను అప్పనంగా కొన్ని కంపెనీలకు చంద్రబాబు నాయుడు ధారాదత్తం చేశారని ఆరోపించారు. వచ్చేది వైసీపీ ప్రభుత్వమేనని, రైతన్నల కష్టాలు తీర్చేది ముఖ్యమంత్రి జగన్ మోహన్ రెడ్డేనన్నారు. మరో సారి ఎంపీగా పోటీ చేస్తున్న తనను, జిల్లాలోని అన్ని నియోజకవర్గాల ఎమ్మెల్యేల అభ్యర్థులను గెలిపించాలని ప్రజలను కోరారు. నామినేషన్‌కు ముందు పద్మావతి నగర్ నుండి నూనెపల్లె మీదుగా ఉదయానంద రెసిడెన్సీ వరకు రోడ్డు షో నిర్వహించారు. కార్యక్రమంలో వైసిపి నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పాల్గొన్నారు.

నందికొట్కూరు వైసిపి అభ్యర్థిగా ధారా సుధీర్ నామినేషన్

ప్రజాశక్తి - నందికొట్కూరు టౌన్

నందికొట్కూరు వైసిపి ఎమ్మెల్యే అభ్యర్థి డాక్టర్ ధార సుధీర్ బుధవారం నామినేషన్ దాఖలు చేశారు. అంతకుముందు ఆయన పట్టణంలోని బ్రహ్మంగారి మఠం నుండి భారీ జన సందోహం మధ్య పాత బస్టాండ్ పటేల్ సెంటర్ వరకు ర్యాలీ నిర్వహించారు. అనంతరం పటేల్ సెంటర్లో భారీ సభలో ధార సుధీర్ మాట్లాడారు. సిఎం జగన్మోహన్ రెడ్డి, శాప్ చైర్మన్ బైరెడ్డి సిద్ధార్థ రెడ్డి నాయకత్వంలో నియోజకవర్గ అభివృద్ధికి కృషి చేస్తానని అన్నారు. శాప్ చైర్మన్ బైరెడ్డి సిద్ధార్థ రెడ్డి మాట్లాడుతూ ఎన్నికల ప్రచారం ప్రారంభించి దాదాపు 100 రోజులు అయిందని, ప్రతిరోజు ఏదో ఒక గ్రామంలో ప్రచారం నిర్వహిస్తూ ప్రభుత్వం చేసిన మంచి సంక్షేమ పథకాలను ప్రజలకు వివరిస్తూ ఉంటే ప్రతిపక్ష పార్టీలు ఊరూరు తిరుగుతూ విమర్శలు చేస్తున్నారని ధ్వజమెత్తారు. ఎమ్మెల్యేగా డాక్టర్ ధారా సుధీర్‌ను గెలిపించడానికి తాను సిద్ధంగా ఉన్నానని చెప్పారు. వైసిపి ఎంపీ అభ్యర్థి పోచ బ్రహ్మానంద రెడ్డి, ఎమ్మెల్యే అభ్యర్థి డాక్టర్ ధార సుధీర్‌లకు ఓటు వేసి భారీ మెజారిటీతో గెలిపించాలని కోరారు. అనంతరం తహాశీల్దార్ కార్యాలయంలో రిటర్నింగ్ ఆఫీసర్ దాస్‌కు నామినేషన్ పత్రాలు అందజేశారు. కార్యక్రమంలో నాయకులు డాక్టర్ పులి శ్రీలత రెడ్డి, మాజీ ఎమ్మెల్యే లబ్బి వెంకటస్వామి, మున్సిపల్ చైర్మన్ దాసి సుధాకర్ రెడ్డి, యువ నాయకులు ఎక్కలదేవి చంద్రమౌళి తదితరులు పాల్గొన్నారు.

మాట్లాడుతున్న అభ్యర్థి డాక్టర్ ధార సుధీర్

రెండవ సెట్ నామినేషన్ వేసిన బిసి జనార్ధన్ రెడ్డి

ప్రజాశక్తి - బనగానపల్లె

బనగానపల్లె టిడిపి ఎమ్మెల్యే అభ్యర్థిగా బీసీ జనార్దన్ రెడ్డి రెండవ సెట్ నామినేషన్ పట్టణంలోని తహసిల్దార్ కార్యాలయంలో ఎన్నికల రిటర్నింగ్ అధికారి కామేశ్వరరావుకు బుధవారం అందజేశారు. రిట్నరింగ్ అధికారి సమక్షంలో ఎన్నికల నియామవళిని అనుసరిస్తూ నామినేషన్ పత్రాలు దాఖలు చేశారు. ఎన్నికల కమిషన్ నిబంధనల మేరకు ర్యాలీలు చేపట్టవద్దని టీడీపీ నాయకులు, కార్యకర్తలకు, అభిమానులకు, పిలుపునిచ్చిన బీసీ జనార్ధన్ రెడ్డి ఈ మేరకు నిరాడంబరంగా నామినేషన్ దాఖలు చేశారు. ఈ సందర్భంగా బీసీ జనార్దన్ రెడ్డి మాట్లాడుతూ రాష్ట్రంలో తెలుగుదేశం పార్టీ అధికారంలోకి వస్తుందని ధీమా వ్యక్తం చేశారు. వైసిపి రాక్షస పాలనను అంతమొందించేందుకు ప్రజలు ఎదురు చూస్తున్నారని తెలిపారు. ప్రజల జీవితాల్లో మార్పు తీసుకువచ్చేందుకు, నియోజకవర్గాన్ని మళ్లీ అభివృద్ధి పథంలో పయనించేందుకు, బనగానపల్లె ప్రజల ఆకాంక్షలు నెరవేర్చేందుకు నామినేషన్ దాఖలు చేసినట్లు చెప్పారు. ఈ కార్యక్రమంలో బిసి జనార్దన్ రెడ్డి కుమార్తె మనోరమరెడ్డి, పట్టణ మాజీ సర్పంచ్ బీసీ రాజారెడ్డి, పట్టణ ఉపసర్పంచి బురానుద్దీన్, టిడిపి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

నామినేషన్ పత్రాలను రిటర్నింగ్ అధికారికి అందజేస్తున్న బీసీ

శ్రీశైలం నియోజకవర్గంలో 9 నామినేషన్లు

ప్రజాశక్తి - ఆత్మకూర్

ఆత్మకూరు పట్టణంలోని శ్రీశైలం నియోజకవర్గం రిటర్నింగ్ అధికారి కార్యాలయంలో బుధవారం మొత్తం 9 నామినేషన్లు దాఖలయ్యాయని రిటర్నింగ్ అధికారి సుధారాణి తెలిపారు. ఆమె మాట్లాడుతూ సమాజ్ వాది పార్టీ తరుపున వై.మధు, ఇండిపెండెంట్ అభ్యర్థులుగా పి.ఈశ్వర్ రెడ్డి, జయ కుమార్ స్వామి, ఎన్.నాగా మల్లికార్జునరెడ్డి, టిడిపి అభ్యర్థి బుడ్డా రాజశేఖర్ రెడ్డి తరపున షహబుద్దీన్ నామినేషన్ దాఖలు చేశారన్నారు. నేషనల్ మహాసభ పార్టీ తరపున జి.మల్లికార్జున, నేషనల్ డెమోక్రటిక్ పార్టీ ఆఫ్ ఇండియా అభ్యర్థిగా ఎన్‌కె.యునస్, నవ నిర్మాణ సమాఖ్య పార్టీ అభ్యర్థిగా కె.మధు గౌడ్, జై భీమ్ రావ్ భారత్ పార్టీ అభ్యర్థిగా ఎం.సుస్మిత నామినేషన్ వేశారన్నారు. మొత్తం తొమ్మిది మంది అభ్యర్థులు నామినేషన్లు దాఖలు చేశారన్నారు.

టిడిపిలోకి భారీగా ముస్లిం మైనార్టీలు చేరిక

ప్రజాశక్తి - ఆత్మకూర్

వైసిపికి చెందిన ముస్లిం మైనార్టీలు, ప్రజాప్రతినిధులు, వార్డు సభ్యులు బుధవారం భారీ సంఖ్యలో శ్రీశైలం టిడిపి ఎమ్మెల్యే అభ్యర్థి బుడ్డా రాజశేఖర రెడ్డి సమక్షంలో టిడిపిలో చేరారు. ఆత్మకూరు మాజీ ఉప సర్పంచి దివంగత ఎన్ఎస్.ఖాజ చిన్న కుమారుడు ఎన్ఎస్ హాషం తన అనుచరులతో బుడ్డ రాజశేఖర్ రెడ్డి సమక్షంలో టిడిపిలో చేరారు. ఆత్మకూరు మున్సిపాలిటీలో అధికార వైసిపికి, ఎమ్మెల్యే శిల్పా చక్రపాణి రెడ్డి మరో ఎదురు దెబ్బ తగిలింది. మున్సిపల్ కో ఆప్షన్ సభ్యురాలు మోమిన్ ఫాతిమా బీ, మాజీ వార్డు సభ్యులు మోమిన్ జాకీర్ హుస్సేన్, సీనియర్ నాయకుడు మోమిన్ షాకీర్ హుస్సేన్‌తో పాటు ఖాజా హుస్సేన్, సయ్యద్ ఖతాల్, షాహిన్ షా, ఖాజా హుస్సేన్, అబ్దుల్లా, హాజీన్ తదితరులతో పాటు 40 కుటుంబాలు ఆత్మకూరులోని టిడిపి కార్యాలయంలో మాజీ ఎమ్మెల్యే, శ్రీశైలం అభ్యర్థి బుడ్డా రాజశేఖర రెడ్డి సమక్షంలో టిడిపిలో చేరారు. వీరికి మాజీ ఎమ్మెల్యే పార్టీ కండువా కప్పి టిడిపిలోకి సాదరంగా ఆహ్వానించారు.

టిడిపిలో చేరిన మున్సిపల్ కో ఆప్షన్స్ సభ్యులు

అట్టహాసంగా ఇండియా వేదిక అభ్యర్థి నామినేషన్

ప్రజాశక్తి- ఆలూరు

ఇండియా వేదిక తరపున కాంగ్రెస్ ఆలూరు నియోజకవర్గ అభ్యర్థి అరకట్ల నవీన్ కిశోర్ బుధవారం అట్టహాసంగా నామినేషన్ దాఖలు చేశారు. ముందుగా సాయిబాబా దేవాలయం నుంచి నవీన్ కిశోర్, కాంగ్రెస్ నాయకులు లక్ష్మీనారాయణ, నాగరాజు యాదవ్, సిపిఐ జిల్లా కార్యదర్శి గిడ్డయ్య, సిపిఎం నాయకులు కెపి.నారాయణస్వామి, షాకీర్, బాలకృష్ణ, వెంకటేశులు, కృష్ణ, సిపిఐ నాయకులు భూపేష్, రామాంజినేయులు, కార్యకర్తలు పెద్ద ఎత్తున డప్పులతో ర్యాలీగా వెళ్లి అంబేద్కర్, వాల్మీకి విగ్రహాలకు పూలమాల వేసి నివాళులర్పించారు. అక్కడి నుంచి ర్యాలీగా ఆలూరు తహాశీల్దార్ కార్యాలయంలో నామినేషన్ పత్రాలను ఆర్ఒ రాము నాయక్‌కు అందజేశారు.

నామినేషన్ వేస్తున్న నవీన్ కిషోర్

కురుక్షేత్రంలో గెలిచేది మేమే

- టిడిపి జిల్లా అధ్యక్షుల తిక్కారెడ్డి

ప్రజాశక్తి- ఆలూరు

రానున్న సార్వత్రిక ఎన్నికల్లో గెలిచేది తామేనని టిడిపి జిల్లా అధ్యక్షులు పాలకుర్తి తిక్కారెడ్డి తెలిపారు. బుధవారం ఆలూరు ఉమా ఫంక్షన్ హాలులో టిడిపి నియోజకవర్గ సర్వసభ్య సమావేశం నిర్వహించారు. పార్లమెంట్ ఎన్నికల సమన్వయ కర్త బిటి.నాయుడు అధ్యక్షత వహించారు. ఈ సందర్భంగా టిడిపి జాతీయ నాయకులు వైకుంఠం ప్రభాకర్ చౌదరి, సోమిశెట్టి వెంకటేశ్వర్లు, టిడిపి ఆలూరు అభ్యర్థి వీరభద్ర గౌడ్ మాట్లాడారు. ఆలూరులో టిడిపి కార్యకర్తలు బలంగా ఉన్నారని, నిరుత్సాహ పడకుండా ప్రతి కార్యకర్త కంకణం కట్టుకొని గెలుపు కోసం కష్టపడాలని కోరారు. అధిష్టానం అభ్యర్థిని ఆలస్యంగా ప్రకటించడం, వెంటనే చంద్రబాబు ప్రోగ్రాం ఉండడం, పార్టీ కార్యకర్తలకు, నాయకులకు కాస్త ఇబ్బంది పెట్టినందుకు టిడిపి కుటుంబ సభ్యులు అర్థం చేసుకోవాలని తెలిపారు. ఎలాంటి విభేదాలూ లేకుండా అందరూ సమన్వయంతో ఆలూరులో టిడిపి జెండాను ఎగురవేసి వీరభద్ర గౌడ్‌ను గెలిపించాలని కోరారు. వైకుంఠం శివప్రసాద్, కప్పట్రాళ్ల బొజ్జమ్మ పాల్గొన్నారు.

సమావేశంలో మాట్లాడుతున్న తిక్కారెడ్డి

నదీతీర గ్రామాల్లో నీటి సమస్య పరిష్కారం

- టిడిపి నాయకులు

ప్రజాశక్తి - నందవరం

నదీతీర గ్రామాల్లో నెలకొన్న తాగునీటి సమస్యను శాశ్వతంగా పరిష్కరించేందుకు టిడిపి ఎమ్మెల్యే అభ్యర్థి బీవీ.జయనాగేశ్వర రెడ్డి కృషి చేస్తారని టిడిపి నాయకులు తెలిపారు. బుధవారం మండలంలోని చిన్నకొత్తిలి గ్రామంలో ప్రచారం నిర్వహించారు. గ్రామంలో ప్రతి ఇంటికీ తిరిగి ఆప్యాయంగా పలుకరిస్తూ వారి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ఐదేళ్ల పాలనలో వైసిపి ప్రభుత్వం ప్రజలకు చేసిన మోసాలను వివరించారు. రానున్న రోజుల్లో టిడిపి ప్రభుత్వం ఏర్పాటైన తర్వాత చేపట్టే సూపర్ సిక్స్ పథకాల గురించి వివరించారు. ఈసారి ఎన్నికల్లో టిడిపి ఎమ్మిగనూరు ఎమ్మెల్యే అభ్యర్థి బీవీ.జయనాగేశ్వర రెడ్డికి, టిడిపి కర్నూలు ఎంపి అభ్యర్థి బస్తిపాటి నాగరాజుకు ఓటు వేసి గెలిపించాలని కోరారు. టిడిపి మాజీ జిల్లా ఉపాధ్యక్షులు నాగరాజ్ గౌడ్, యువ నాయకులు గురురాజ్ దేశాయ్, కన్వీనర్ చిన్న రాముడు, ఖాసీం వలీ, పరశు రాముడు, రామన్న గౌడ్, సలాం పాల్గొన్నారు.


ప్రచారం నిర్వహిస్తున్న టిడిపి నాయకులు

టిడిపి నుంచి వైసిపిలోకి చేరిక

ప్రజాశక్తి - కౌతాళం

మండలంలోని ఉరుకుంద గ్రామానికి చెందిన టిడిపి నాయకులు వైసిపిలో చేరారు. టిడిపి నుంచి గట్టూరి బ్రదర్స్‌తో పాటు దాదాపు 10 కుటుంబాలు శ్రీఉరుకుంద ఈరన్న దేవస్థానం ఛైర్మన్ ఆర్.నాగరాజు గౌడ్ ఆధ్వర్యంలో బుధవారం వైసిపి ఎమ్మెల్యే అభ్యర్థి వై.బాలనాగి రెడ్డి సమక్షంలో వైసిపిలో చేరారు. ఈ సందర్భంగా వారు మాట్లాడారు. దశాబ్ద కాలంగా టిడిపితో పేదలకు ఎలాంటి అభివృద్ధి జరగలేదని తెలిపారు. జగన్మోహన్ రెడ్డి చేస్తున్న సంక్షేమ పథకాలకు ఆకర్షితులమై వైసిపిలో చేరినట్లు చెప్పారు. పార్టీలో చేరిన వారిలో గట్టూరి పెద్ద నరసింహులు, గట్టూరి పెద్ద ఈరన్న, గట్టూరి చిన్న ఈరన్న, గట్టూరి రవికుమార్, గట్టూరి లక్ష్మన్న, మేలిగిరి నాగరాజు, సాలి బసప్ప కుమారుడు మేలగిరి ఈరన్న, కట్ట కిష్టప్ప, కురువ మారన్న, చాకలి ఆర్లప్ప, బేగరి నరసింహులు, బేగరి అల్లప్ప వైసిపిలో చేర్చుకున్నారు.

వైసిపిలో చేరుతున్న నాయకులు

కొనసాగిన నామినేషన్ల పర్వం

ప్రజాశక్తి - మంత్రాలయం

మంత్రాలయం ఎమ్మెల్యే అభ్యర్థులుగా వైసిపి, టిడిపి, స్వతంత్ర అభ్యర్థులుగా నామినేషన్ల పర్వం కొనసాగింది. బుధవారం స్థానిక తహాశీల్దార్ కార్యాలయంలో ఎన్నికల రిటర్నింగ్ అధికారి ఎ.మురళీకి వైసిపి ఎమ్మెల్యే అభ్యర్థి వై.బాలనాగిరెడ్డి, రెండో సెట్‌ను, టిటిడి పాలకమండలి సభ్యులు సీతారామిరెడ్డి, టిడిపి అభ్యర్థి ఎన్.రాఘవేంద్ర రెడ్డి తరఫున కురువ రామకృష్ణ రెండో సెట్‌ను దాఖలు చేశారు. రాఘవేంద్ర రెడ్డి సతీమణి యశోదమ్మ, ఆయన సోదరుడు ఎన్.రామకృష్ణారెడ్డి స్వతంత్ర అభ్యర్థులుగా, కాంగ్రెస్ ఎమ్మెల్యే అభ్యర్థిగా పి.మురళీకృష్ణ రాజు నామినేషన్లు దాఖలు చేశారు. ఎలాంటి అవాంఛనీయ సంఘటనలూ చోటు చేసుకోకుండా డీఎస్పీ సీతారామయ్య ఆదేశాల మేరకు సిఐ ఎరిషావలీ, ఎస్ఐ గోపినాథ్ ఆధ్వర్యంలో బందోబస్తు ఏర్పాటు చేశారు. ప్రతి అభ్యర్థితో పాటు మరో నలుగురికి మాత్రమే తహాశీల్దార్ కార్యాలయంలోకి అనుమతి ఇచ్చారు.

నామినేషన్ పత్రాలు అందజేస్తున్న కాంగ్రెస్ అభ్యర్థి మురళీ కృష్ణ రాజు

మెగా కాదు.. దగా డీఎస్సీ

- టిడిపి ఎమ్మిగనూరు ఎమ్మెల్యే అభ్యర్థి బీవీ

ప్రజాశక్తి - ఎమ్మిగనూరు

రాష్ట్రంలో జగన్మోహన్ రెడ్డి ప్రభుత్వం విడుదల చేసింది మెగా డీఎస్సీ కాదని, దగా డీఎస్సీ అని టిడిపి ఎమ్మెల్యే అభ్యర్థి డాక్టర్ బీవీ.జయ నాగేశ్వర రెడ్డి విమర్శించారు. బుధవారం బీవీ నివాసంలో విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. రాష్ట్రంలో 50,892 ఖాళీలుంటే 6,100 పోస్టులకే నోటిఫికేషన్ ఇవ్వడం నిరుద్యోగులను మోసం చేయడమేనని విమర్శించారు. డీఎస్సీ పేరుతో ఎన్నికలను దృష్టిలో పెట్టుకొనే జగన్ రెడ్డి కొత్త డ్రామాకు తెర తీశారని మండిపడ్డారు. జగన్ మాటలకు మోసపోకుండా యువత జాగ్రత్త పడాలని కోరారు. ఉద్యోగాలు, ఉపాధి కల్పించలేని జగన్ రెడ్డి చేతగానితనంతో రాష్ట్రవ్యాప్తంగా 1,745 మంది యువత బలవన్మరణాలకు పాల్పడ్డారని తెలిపారు. టిడిపి హయాంలో రాష్ట్రాన్ని పెట్టుబడులకు హబ్‌గా మార్చితే జగన్ రెడ్డి రాష్ట్రాన్ని గంజాయికి హబ్‌గా మార్చారని మండిపడ్డారు.

సమావేశంలో మాట్లాడుతున్న బీవీ

పాణ్యం టిడిపి అభ్యర్థి గౌరు చరిత నామినేషన్

- మెగా సిరి ఫంక్షన్ హాల్ నుంచి కలెక్టరేట్ వరకు ప్రదర్శన

ప్రజాశక్తి-కర్నూలు హాస్పిటల్

వేలాది మంది జనంతో టిడిపి అభ్యర్థి గౌరు చరిత రెడ్డి నంద్యాల చెక్ పోస్ట్ మేగాసిరి ఫంక్షన్ హాలులో టిడిపి జనసేన బిజెపి నాయకులు కార్యకర్తలతో సమావేశం నిర్వహించారు. అక్కడ నుండి భారీ ఎత్తున ప్రజలతో కలెక్టరేట్ వరకు గౌరు చరిత రెడ్డి బయలుదేరారు అసంఖ్యాక ప్రజానీకం కదలివచ్చిన పసుపుదండు, తరలి వచ్చిన జనసైనికులు, సానుభూతిపరులందరి సమక్షంలో కర్నూలు జిల్లా సంయుక్త కలెక్టర్ ఛాంబర్‌లో పాణ్యం-138 అసెంబ్లీ నియోజకవర్గానికి పాణ్యం రిటర్నింగ్ అధికారి నారపురెడ్డి మౌర్యకు పాణ్యం అసెంబ్లీ టీడీపీ అభ్యర్థి గౌరు చరిత రెడ్డి, నందికొట్కూరు నియోజకవర్గం టిడిపి ఇన్చార్జి గౌరు వెంకట రెడ్డి నామినేషన్ పత్రాలు అందజేశారు. బుధవారం కర్నూలు జిల్లా కలెక్టర్ కార్యాలయంలో కూటమి ఉమ్మడి అభ్యర్థిగా చరిత రెడ్డి నామినేషన్ దాఖలు చేశారు. గౌరు చరిత రెడ్డి మీడియాతో మాట్లాడుతూ ఈసారి దిమ్మతిరిగేలా ప్రత్యర్థి వైసిపి పార్టీని ఓడించబోతున్నామని తెలిపారు, నామినేషన్ కార్యక్రమానికి తరలివచ్చిన పాణ్యం నియోజకవర్గం కుటుంబ సభ్యులందరికీ హృదయపూర్వక ధన్యవాదాలు తెలిపారు.

ఆళ్లగడ్డ వైసిపి అభ్యర్థిగా గంగుల నామినేషన్

ప్రజాశక్తి - ఆళ్లగడ్డ

ఆళ్లగడ్డ నియోజకవర్గం వైసీపీ అభ్యర్థిగా గంగుల బ్రిజేంద్ర రెడ్డి బుధవారం నామినేషన్ దాఖలు చేశారు. ముందుగా వైసిపి నాయకులు, కార్యకర్తలు, గంగుల అభిమానులతో కలిసి భారీ ఊరేగింపుగా తమ స్వగృహం నుంచి బయలుదేరారు. నాలుగు రోడ్ల కూడలి, టిబి రోడ్డు, పాత బస్టాండ్ మీదుగా ప్రభుత్వ ఆసుపత్రి వరకు పెద్ద ఎత్తున ర్యాలీ నిర్వహించారు. ర్యాలీలో వైసిపి ఎమ్మెల్యే అభ్యర్థి గంగుల నాని, సతీమణి గంగుల సారిక రెడ్డి, మున్సిపల్ చైర్మన్ డాక్టర్ రామలింగారెడ్డి, నంద్యాల విజయ డైరీ చైర్మన్ ఎస్వీ జగన్మోహన్ రెడ్డి, రాష్ట్ర మైనార్టీ నాయకులు షేక్ బాబూలాల్, సీనియర్ న్యాయవాది శ్రీనాథ్ రెడ్డి నామినేషన్ కార్యక్రమంలో పాల్గొన్నారు. అనంతరం గంగుల బ్రిజేంద్రా రెడ్డి నామినేషన్ పత్రాలను తహాశీల్దార్ కార్యాలయంలో ఆళ్లగడ్డ రిటర్నింగ్ అధికారి మల్లికార్జున రెడ్డికి అందజేశారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర జలవనరులశాఖ సలహాదారులు గంగుల ప్రభాకర్ రెడ్డి, కుమార్తె గంగుల అవంతిక రెడ్డి, గంగుల సోదరులు గంగుల మనోహర్ రెడ్డి, గంగుల సుదర్శన్ రెడ్డి, వైసిపి తాలుకా నాయకులు భూమా కిషోర్ రెడ్డి, మార్కెట్ యార్డ్ చైర్మన్ గంధం రాఘవరెడ్డి, ఎంపీపీలు గజ్జల రాఘవేంద్ర రెడ్డి, వీరభద్రుడు, మున్సిపల్ వైస్ చైర్మన్ నాయబ్ రసూల్, కౌన్సిలర్ గొట్లూరు సుధాకర్ రెడ్డి, నాయకులు రాచం రెడ్డి రామ్మోహన్ రెడ్డి, బద్రి భాస్కర్ రెడ్డి, ఆజాద్, బసాపురం అబ్దుల్ సలాం, ఇంతియాజ్, ప్రముఖ కాంట్రాక్టర్ పివిఎస్ఆర్ శివరామిరెడ్డి, డాక్టర్ సురేంద్రనాథ్ రెడ్డి, ముల్లా ఖాదర్ బాషా, కార్యకర్తలు పాల్గొన్నారు.

నామినేషన్ వేయడానికి వెళ్తున్న గంగుల

టిడిపికి ఓటు వేస్తే పల్లెల్లో ఘర్షణలు మొదలు

- వైసిపికి వెన్నుపోటు పొడిచిన రాఘవేంద్రరెడ్డి
- వైసిపి ఎమ్మెల్యే అభ్యర్థి బాలనాగిరెడ్డి

ప్రజాశక్తి - మంత్రాలయం

టిడిపి అభ్యర్థి ఎన్.రాఘవేంద్ర రెడ్డి వైసిపి నుంచి లబ్ధి పొంది జగన్మోహన్ రెడ్డికి వెన్నుపోటు పొడిచారని, అలాంటి వారికి ఓటు వేస్తే 15 ఏళ్లుగా ప్రశాంతంగా ఉన్న పల్లెల్లో ఘర్షణలు మొదలవుతాయని వైసిపి ఎమ్మెల్యే అభ్యర్థి వై.బాలనాగిరెడ్డి తెలిపారు. బుధవారం రాఘవేంద్ర సర్కిల్ చేరుకున్న ఆయన తహాశీల్దార్ కార్యాలయంలో ఎన్నికల రిటర్నింగ్ అధికారి ఎ.మురళీకి టిటిడి పాలకమండలి సభ్యులు వై.సీతారామిరెడ్డి, వైసిపి జిల్లా ప్రధాన కార్యదర్శి పురుషోత్తం రెడ్డి, మండల అధ్యక్షులు భీమిరెడ్డి, న్యాయవాది గురురాజారావుతో రెండో సెట్ నామినేషన్ పత్రాలను అందజేశారు. ఈ సందర్భంగా వైసిపి యువ నాయకులు వై.ధరణీధర్ రెడ్డి, వై.ప్రదీప్ రెడ్డితో తరలి వచ్చిన నాయకులతో రాఘవేంద్ర సర్కిల్‌లో ప్రచార రథంపై ఆయన మాట్లాడారు. నియోజకవర్గ ప్రజలే తన దేవుళ్లని, నాయకులు, కార్యకర్తల ఆశీస్సులతో మూడు సార్లు అసెంబ్లీకి వెళ్లానని తెలిపారు. నాలుగో సారి కూడా అసెంబ్లీకి వెళ్ళడం ఖాయమని ధీమా వ్యక్తం చేశారు. కర్నూలు వైసిపి ఎంపీ అభ్యర్థి బివై. రామయ్యకు, ఎమ్మెల్యేగా తనకు ఓటు వేసి గెలిపించాలని కోరారు. అంతకుముందు గ్రామదేవత మంచాలమ్మను, రాఘవేంద్రుని మూల బృందావనాన్ని దర్శించుకున్నారు. రాఘవేంద్ర సర్కిల్ నుంచి గోశాల వద్ద ఏర్పాటు చేసిన భోజన వసతి కేంద్రం వరకు నాయకులు, కార్యకర్తల మధ్య భారీ ఊరేగింపు నిర్వహించారు.

మాట్లాడుతున్న బాలనాగిరెడ్డి

దొంగ సారా, మైనింగ్ దోపిడీయే మీరు చెప్పే పరిశ్రమలా..?

- మంత్రి బుగ్గన రాజేంద్రనాథ్ రెడ్డి

ప్రజాశక్తి - ప్యాపిలి

దొంగ సారా కాయండని, మైనింగ్ దోపిడీ చేసుకోండని టిడిపి మాజీ ఎమ్మెల్యే బేతంచెర్లల్లో చెప్పడమే వారు తీసుకురాబోయే పరిశ్రమలా.. అంటూ మంత్రి బుగ్గన రాజేంద్రనాథ్ రెడ్డి సూటిగా ప్రశ్నించారు. బుధవారం మండలంలోని బావిపల్లే, డి రంగాపురం, కలచట్ల, ఎస్ రంగాపురం గ్రామాలో మంత్రి ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ అభివృద్ధికి అర్థం తెలియని వారు అభివృద్ధి చేస్తారా, స్వప్రయోజనాలకోసం పార్టీ మారితే తమకు వచ్చే నష్టమేమి లేదన్నారు. ఈ ఎన్నికల్లో తనను మరోసారి ఆశీర్వదించాలని ఓటర్లను కోరారు. అనంతరం మంత్రి బుగ్గన సమక్షంలో జలదుర్గం గ్రామానికి చెందిన టీడీపీ నాయకులు ఎస్ శ్రీరాములు, పెద్దన్న, కే.కృష్ణమూర్తి, కంబగిరి స్వామి, రామకృష్ణ, కొచ్చెర్వు శ్రీనివాసులు స్థానిక నాయకుడు చిగురుమాను రాజశేఖర్ రెడ్డి ఇంటిదగ్గర వైసిపి కండువా కప్పుకున్నారు. అలాగే బావిపల్లి గ్రామంలో తలారి కృష్ణమూర్తి, అరవ వెంకటరాముడు, తలారి రామలింగన్న, ప్రసాద్ తదితరులతో పాటు 15 కుటుంబాలు టీడీపీని వీడి వైఎస్సార్సీపీలో చేరాయి. కార్యక్రమంలో మీట్ చైర్మన్ శ్రీరాములు, జడ్పిటిసి బోరెడ్డి శ్రీరామ్ రెడ్డి, వ్యవసాయ సలహా మండలి చైర్మన్ మెట్టు వెంకటేశ్వర రెడ్డి, కృష్ణమూర్తి, జేసిఎస్ కన్వీనర్‌మల్లికార్జు రెడ్డి, నాగభూషణ్ రెడ్డి, భువనేశ్వర్ రెడ్డి, ఎర్రగుంట్ల పల్లె వెంకటేశ్వర్ రెడ్డి, చిన్న సుంకయ్య, కమతం భాస్కర్ రెడ్డి, బోరెడ్డి రాము, మస్తాన్ ఖాన్,రాజశేఖర్ రెడ్డి, వేమిరెడ్డి, ప్రకాష్ రెడ్డి, మద్దయ్య యాదవ్, ఎంపిటీసీ శ్రీనివాసులు, సర్పంచి దస్తగిరి, కొండారెడ్డి, బాల మద్దయ్య, చాందు, చంద్రశేఖర్ రెడ్డి, డిరంగాపురం జయరామిరెడ్డి, ఓబుల్ రంగారెడ్డి యాదవ్ తదితరులు పాల్గొన్నారు.

బావిపల్లె గ్రామంలో మాట్లాడుతున్న మంత్రి బుగ్గన

ఝూం.. తక్.. జెజ్జనక్

ప్రజాశక్తి-కర్నూలు క్రైమ్

పాణ్యం నియోజకవర్గ నియోజకవర్గ సిపిఎం ఎమ్మెల్యే అభ్యర్థి డి.గౌసు దేశాయి గెలుపును కాంక్షిస్తూ బుధవారం ప్రజానాట్య మండలి(పిఎన్ఎం) కళాకారులు ఎన్నికల ప్రచారంలో పాల్గొన్నారు. ఈ మేరకు బుధవారం కర్నూలు నగరంలోని స్థానిక వీకర్ సెక్షన్ కాలనీలో అభ్యర్థికి డప్పులతో ఘనస్వాగతం పలికారు. ఈ సందర్భంగా కళాకారులు ఝూంతక్... జజ్జనక్ అంటూ డప్పుల దరువుకు అనుగుణంగా క్రమ పద్ధతిలో వేసిన చిందులు స్థానికుల దృష్టిని ఆకర్షించేలా చేశాయి. ఈ కార్యక్రమంలో పిఎన్ఎం జిల్లా సహాయ కార్యదర్శి రాంబాబు, కళాకారులు వెంకటయ్య, శేషు, తులసి, సుబ్బయ్య, మధు, రామకృష్ణ, సూరి, నాగరాజు, ప్రకాష్ పాల్గొన్నారు.

డప్పుల దరువుతో స్వాగతం పలుకుతున్న పిఎన్ఎం కళాకారులు

నందవరంలో తాగునీటి ఎద్దడి

- గంటల తరబడి ట్యాంకుల వద్ద పడిగాపులు
- పట్టించుకోని గ్రామ పంచాయతీ అధికారులు

ప్రజాశక్తి - బనగానపల్లె

బనగానపల్లె మండలం నందవరం గ్రామంలో తాగునీటి ఎద్దడి నెలకొంది. గుక్కెడు నీటి కోసం గంటల తరబడి కుళాయిల వద్ద, ట్యాంకుల వద్ద పడిగాపులు కాయాల్సిన పరిస్థితి నెలకొంది. నందవరం గ్రామంలో ఎస్సీ కాలనీ, బీసీ కాలనీ, వడ్డేపేట, గొల్లపేట, పడమటి కాలనీలలో తీవ్ర నీటి ఎద్దడి ఏర్పడింది. నీటి ట్యాంకర్ల కోసం పనులు మాని ఎదురు చూడవలసిన దుస్థితి నెలకొందని గ్రామ ప్రజలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. గ్రామంలోని బోర్లలో భూగర్భ జలాలు ఇంకిపోయి నీళ్ళు రావడం లేదని ఆయా కాలనీల ప్రజలు చెబుతున్నారు. కొన్ని బోర్లలో ఒండు నీళ్ల ఎర్ర మట్టితో వస్తున్నాయని, వాటిని వాడలేకపోతున్నామని మహిళలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. గ్రామంలో సుమారు 6 వేల జనాభా ఉంది. బోర్లలో భూగర్భ జలాలు తగ్గడంతో ప్రజలు తాగునీటి కోసం తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు.

ట్యాంకర్ వద్ద నీళ్లు పట్టుకుంటున్న మహిళలు

నీళ్ల కోసం గ్రామస్తులు పడుతున్న బాధలు వర్ణనాతీతం. 20 రోజుల నుండి తాగునీటి సమస్య నెలకొన్న గ్రామ పంచాయతీ అధికారులు పట్టించుకోవడం లేదని ప్రజలు ఆరోపిస్తున్నారు. ఇప్పటికైనా అధికారులు స్పందించి టంగుటూరు తాగునీటి పథకం ద్వారా తమ గ్రామానికి నీటిని సరఫరా చేయాలని నందవరం ప్రజలు కోరుతున్నారు.

కార్తీక్‌ను అభినందిస్తున్న ప్రముఖ వ్యాపారవేత్త షబ్బీర్ అహ్మద్

ఇంటర్ విద్యార్థికి వ్యాపారవేత్త చేయూత

ప్రజాశక్తి - చాగలమర్రి: చాగలమర్రికి చెందిన నిరుపేద ఇంటర్ విద్యార్థి కార్తీక్ అత్యధిక మార్కులు సాధించడంతో ప్రముఖ వ్యాపారవేత్త చక్రం బీడీ ప్రొప్రైటర్ ముల్లా షబ్బీర్ అహ్మద్ బుధవారం ఆ విద్యార్థిని సన్మానించి రూ. 10 వేలు నగదు ప్రోత్సాహకం అందజేసి చేయూతనిచ్చారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యార్థి కార్తీక్ మధ్యతరగతికి చెందిన విద్యార్థి కావడంతో ఉన్నత చదువులు చదివేందుకు ప్రోత్సాహాన్ని ఇచ్చామన్నారు. కార్తీక్ ప్రొద్దుటూరులో శ్రీ విద్యా జూనియర్ కళాశాలలో రెండో సంవత్సరం 1000 మార్కులకు 971 సాధించి మండల టాపర్గా నిలిచారన్నారు. కార్తీక్ తల్లి సరళ ఒంటరి మహిళ కావడంతో ఆయన తాత నాగరాజు పౌరోహత్యం చేసుకుంటూ జీవనం కొనసాగిస్తున్నాడు. ఉన్నత చదువులు చదివేందుకు ఆర్థిక స్తోమత లేకపోవడం వల్ల నాగరాజు మనవడికి మల్లా షబ్బీర్ అహ్మద్ రూ. 10 వేలు నగదు ప్రోత్సాహం అందజేశారు.కార్తీక్ ఉన్నత చదువుల కోసం చదువుల కోసం ఆర్థిక సహాయం చేస్తానని మాటిచ్చారు. కార్యక్రమంలో ఉప మండల అధ్యక్షుడు ముల్ల రఫీ, రామకృష్ణ మెడికల్ స్టోర్ ప్రొప్రైటర్ తొమ్మండ్రు నాగేంద్ర కుమార్ గుప్తా, నాగేంద్రయ్య కూతురు సరళ తదితరులు పాల్గొన్నారు.

నామినేషన్ కార్యక్రమానికి తరలి వెళుతున్న నాయకులు

నామినేషన్‌కు తరలి వెళ్లిన వైసిపి నాయకులు

ప్రజాశక్తి - పగిడ్యాల : నందికొట్కూరు నియోజకవర్గ వైసిపి ఎమ్మెల్యే అభ్యర్థి డాక్టర్ ధారా సుధీర్ నామినేషన్ కార్యక్రమానికి బుధవారం పగిడ్యాల మండల వైసిపి నాయకులు అత్యధిక సంఖ్యలో తరలి వెళ్లారు. మాజీ జెడ్పిటిసి, వైసిపి మండల అధ్యక్షుడు పుల్యాల నాగిరెడ్డి ఆధ్వర్యంలో నాయకులు, కార్యకర్తలు మోటార్ సైకిళ్లపై, ఆటోలపై తరలివెళ్లారు. ఈ సందర్భంగా నాగిరెడ్డి మాట్లాడారు. శాప్ చైర్మన్ బైరెడ్డి సిద్ధార్థ రెడ్డి ఆధ్వర్యంలో నందికొట్కూరు ఎమ్మెల్యే అభ్యర్థి డాక్టర్ ధార సుధీర్ అత్యధిక మెజార్టీతో గెలుపు పొందడం తథ్యమని జోస్యం చెప్పారు. కార్యక్రమంలో వైసిపి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

రైతులను దగా చేసిన వైసిపి : బిసి ఇందిర

ప్రజాశక్తి - సంజామల

వైసిపి ప్రభుత్వం రైతులను దగా చేసిందని టిడిపి ఎమ్మెల్యే అభ్యర్థి బిసి జనార్దన్ రెడ్డి సతీమణి బిసి ఇందిరా రెడ్డి విమర్శించారు. బుధవారం సంజామల మండలం మంగంపల్లె గ్రామంలో టిడిపి అభ్యర్థి బీసీ జనార్దన్ రెడ్డి సైకిల్ గుర్తుకు ఓట్లు వేసి అత్యధిక మెజార్టీతో గెలిపించాలని కోరుతూ బిసి ఇందిరా రెడ్డి ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ రైతులు సాగు నీటి కోసం తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని, జలయజ్ఞం పేరుతో రైతులను దారుణంగా వైసీపీ ప్రభుత్వం మోసం చేసిందని విమర్శించారు. టిడిపి ప్రభుత్వం ప్రజలకు స్వేచ్ఛాయుత జీవితాన్ని ఇస్తుందని తెలిపారు. ప్రతి ఒక్కరు కలిసికట్టుగా పని చేసి చంద్రబాబును ముఖ్యమంత్రిని చేసుకోని, రాష్టాన్ని సైకో ముఖ్యమంత్రి చేతిలో నుంచి విముక్తి కల్పిద్దామన్నారు. ఈ సందర్భంగా 6 భవిష్యత్తు గ్యారంటి పథకాల గురించి ప్రజలకు వివరించి టిడిపిని గెలిపించాలని కోరారు. కార్యక్రమంలో టీడీపీ, జనసేన నాయకులు, కార్యకర్తలు, బీసీ అభిమానులు పాల్గొన్నారు.

ప్రచారం నిర్వహిస్తున్న బీసీ ఇందిరా

'గురురాజా' విద్యార్థులకు అభినందన సత్కారం

ప్రజాశక్తి - నంద్యాల

నంద్యాల పట్టణం ఎన్జీవో కాలనీలోనిశ్రీ గురురాజా ఇంగ్లీష్ మీడియం స్కూల్ నందు ఎస్ఎస్‌సి ఫలితాల్లో అత్యద్భుతమైన ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు బుధవారం అభినందన సత్కారం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి స్కూల్ డైరెక్టర్ పి . షేక్షావలి రెడ్డి, గురు రాఘవేంద్ర విద్యాసంస్థల చైర్మన్ డాక్టర్ పి.దస్తగిరిరెడ్డి హాజరయ్యారు. ఈ సందర్భంగా వారు ఎస్-ఎస్‌సి ఫలితాలలో జి.జోషిత 594, ఎం.హర్షిత 594, డి.పల్లవి 593, ఎం.రష్మి 593, కే.నాగ కుమారి 592, ఎం.సుశాంత్ 590 ఇలా వరుసగా 575 నుంచి 594 మార్కులను సాధించిన 31 మంది విద్యార్థులకు జ్ఞాపికలు అందజేసి ఘనంగా సత్కరించారు. చైర్మన్ దస్తగిరి రెడ్డి మాట్లాడుతూ 500 నుంచి 594 మార్కులు 214 మంది విద్యార్థులు సాధించారని తెలిపారు. ప్రతి ఇద్దరిలో ఒకరు 500 మార్కులు సాధించారని చెప్పారు. అత్యుత్తమ ప్రతిభ కనబరిచిన చిన్నారులకు జ్ఞాపికను అందజేసి వారి విజయాలను ప్రశంసించారు. ఇదే రీతిలో భవిష్యత్తులో చక్కని ప్రతిభను కనబరుస్తూ అద్భుతమైన విజయాలను సాధిస్తూ, తల్లిదండ్రుల ఆశయాలను, మీ కలలను సాకారం చేసుకోవాలని సూచించారు. కార్యక్రమంలో విద్యార్థుల తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

అత్యధిక మార్కులు సాధించిన విద్యార్థులను అభినందిస్తున్న దృశ్యం

'బాల అకాడమీ'లో విద్యార్థుల తల్లిదండ్రులకు సన్మానం

ప్రజాశక్తి - నంద్యాల

నంద్యాలలోని పార్క్ రోడ్డు సమీపంలో గల బాల అకాడమీ పాఠశాలలో పదో తరగతి ఫలితాల్లో విద్యార్థులు ఉత్తమ మార్కులు సాధించడంలో భాగస్వామ్యమైన తల్లిదండ్రులను బుధవారం పాఠశాల యాజమాన్యం ఘనంగా సన్మానించారు. ఈ సన్మాన సభకు ముఖ్య అతిథిగా రావూస్ కాలేజ్ ప్రిన్సిపల్ అప్పారావు హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పదో తరగతి పరీక్ష ఫలితాలలో 600కు 593 అత్యధిక మార్కులు, 591, 587, 586, 584, 582, 581, 580 మార్కులు సాధించిన 58 విద్యార్థులకు, 24 మందికి పైగా 550, 42 మందికి 500 పైగా మార్కులను సాధించి 100 శాతం ఉత్తీర్ణత సాధించడం అభినందనీయమన్నారు. అనంతరం విద్యార్థుల విజయంలో భాగస్వామ్యులైన విద్యార్థుల తల్లిదండ్రు లందరికీ పాఠశాల యాజమాన్యం ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేస్తూ సన్మానం చేశారు. వారందరికీ చక్కని విందును పాఠశాల యాజమాన్యం వారు ఏర్పాటు చేశారు.

సమావేశంలో మాట్లాడుతున్న అప్పారావు

పది ఫలితాల్లో 'వివేకానంద విద్యా విహార్' విద్యార్థుల విజయభేరి

ప్రజాశక్తి - పాములపాడు

పదవ తరగతి పరీక్షల ఫలితాల్లో పాములపాడులోని శ్రీ వివేకానంద విద్యా విహార్ ఉన్నత పాఠశాల విద్యార్థులు విజయకేతనం ఎగురవేసి వంద శాతం ఉత్తీర్ణత సాధించారు. బుధవారం విద్యార్థులకు పాఠశాలలో అభినంద సభ నిర్వహించారు. పాఠశాల కరస్పాండెంట్ ఆర్ఎస్ఆర్ గోపాల్, పాఠశాల డైరెక్టర్ రాయపాటి దేవికలు పాఠశాల టాపర్లుగా నిలిచిన మూగి జస్విక (567), సంజపోగు సుస్మిత శ్రీ (558), పాశం ప్రియాంక (521)లను అభినందించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ విద్యార్థులు వారి భవిష్యత్తుకు పదవ తరగతి మొదటి మెట్టు అని, ప్రతి విద్యార్థి లక్ష్యంతో విద్యనభ్యసించి సాధించాలనుకున్న శిఖరానికి ఎదిగేందుకు లక్ష్యంతో ముందుకు నడవాలని కోరారు. ప్రతి విద్యార్థి ఉన్నత విద్యను అభ్యసించాలంటే పట్టుదల ఎంతో అవసరమన్నారు. ఉపాధ్యాయుల బోధన ఎంత ముఖ్యమో విద్యార్థి పట్టుదల కూడా అంతే ముఖ్యమన్నారు. అనుకున్నది సాధించి తల్లిదండ్రులకు, ఈ ప్రాంతానికి, పాఠశాలకు కీర్తిని తెచ్చే విధంగా లక్ష్యంతో ముందుకు సాగాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయ బృందం బాలకృష్ణ, సురేంద్ర, అన్వర్ భాష, నారాయణ ఆచారి, షాజహాన్, జయలక్ష్మి, సిరివెన్నెల, హిమప్రియ, స్రవంతి, హరిత, సునీత, జి.స్రవంతి, విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొన్నారు.

టాపర్లుగా నిలిచిన వారిని అభినందిస్తున్న కరస్పాండెంట్ ఆర్ఎస్ఆర్ గోపాల్

ప్రచారం నిర్వహిస్తున్న నాయకులు

చెరుకుచెర్లలో టిడిపి ప్రచారం

ప్రజాశక్తి - మిడుతూరు : మండలంలోని చెరుకుచర్ల గ్రామంలో బుధవారం బాబు సూపర్ సిక్స్ పథకాల ఇంటింటి ప్రచారాన్ని టిడిపి నాయకులు జి.సర్వోత్తమ్ రెడ్డి, మహేశ్వర్ రెడ్డి, కాతారమేష్ రెడ్డి, పానుగంటి భూషణం, గద్దల ఆనందం, గద్దల స్వాములు, వెంకటరత్నం, శివరామిరెడ్డి ఆధ్వర్యంలో బుధవారం నిర్వహించారు. నందికొట్కూరు టీడీపీ ఎమ్మెల్యే అభ్యర్థి గిత్త జయసూర్యకు ఓటు వేసి గెలిపించాల్సిందిగా ఓటర్లను కోరారు. కార్యక్రమంలో టీడీపీ నాయకులు మాండ్ర సురేంద్రనాథ్ రెడ్డి, వంగాల రవికుమార్ రెడ్డి, శేఖర్ వల్లి , ఇదురుస్, బి మబ్బులమ్మద్, ఏ రెహమాన్, ఏం రఫీ, ఏ హతావ్ రామన్, పుల్లయ్య, షేక్, రమణ తదితరులు పాల్గొన్నారు.

నేడు కాంగ్రెస్ అభ్యర్థి తోగూరు ఆర్థర్ నామినేషన్

ప్రజాశక్తి - నందికొట్కూరు టౌన్ : నందికొట్కూరు నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థిగా తోగూరు ఆర్థర్ గురువారం నామినేషన్ దాఖలు చేయనున్నారు. మొదట కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి తోగూరు ఆర్థర్ ఆధ్వర్యంలో పట్టణంలోని బ్రహ్మంగారి గుడిలో ప్రత్యేక పూజలు నిర్వహించి అనంతరం మఠం నుండి ర్యాలీతో ప్రారంభమై శాంతి టాకీస్ మీదుగా పాతబస్టాండ్ వరకు చేరుకుంటారు. పటేల్ కూడలి మీదుగా నందికొట్కూరు ఎన్నికల కార్యలయం చేరుకుని నామినేషన్ దాఖలు చేయనున్నారు. ఈ సందర్భంగా బుధవారం తోగుర్ ఆర్థర్ మాట్లాడుతూ ఈ కార్యక్రమానికి కాంగ్రెస్ పార్టీ కుటుంబ సభ్యులు, ముఖ్య నాయకులు, కార్యకర్తలందరూ పాల్గొని విజయవంతం చేయాలని కోరారు

నీటి సమస్య పరిష్కరించాలని ఖాళీ బిందెలతో నిరసన

- మూడు నెలలుగా సుందరయ్య నగర్‌లో నీటి కష్టాలు

ప్రజాశక్తి - మహానంది : మహానంది మండలం గాజులపల్లి గ్రామంలోని సుందరయ్య నగర్ కాలనీ వాసులు తీవ్ర నీటి ఎద్దడిని ఎదుర్కొంటున్నారు. వేసవిలో తాగునీటికి ఇబ్బంది రాకుండా ప్రజల దాహార్తిని తీర్చేందుకు అధికారులు ముందస్తు చర్యలు చేపట్టాల్సి ఉంది. అయితే ఎలాంటి చర్యలు తీసుకోకపోవడంతో ప్రజలు గుక్కెడు నీళ్ల కోసం పంట పొలాల్లో ఉన్న బోరు బావుల వద్దకు వెళ్లి బిందెలతో నీళ్లు తెచ్చుకోవాల్సిన పరిస్థితి నెలకొంది. మహానంది మండలం గాజులపల్లె గ్రామ పరిధిలోని గుండంపాడు వెళ్లే దారిలో సుందరయ్య నగర్‌లో ప్రజలు నీటి కష్టాలతో ఇబ్బందులు పడుతున్నామంటూ బుధవారం ఖాళీ బిందెలతో నిరసన తెలిపారు. ఈ సందర్భంగా స్థానిక మహిళలు మాట్లాడుతూ దాదాపు మూడు నెల రోజులుగా చుక్కనీరు లేక ఇబ్బంది పడుతున్నామని, అక్కడున్న చేతి పంపు, బోరింగ్‌లు, రెండు బోర్లలో భూగర్భ జలాలు అడుగంటిపోవడంతో, నీరు రావడం లేదని, వ్యవసాయ బోర్ల నుండి నీరు తెచ్చుకుంటున్నట్లు తెలిపారు. పలుమార్లు అధికారులకు విన్నవించుకున్నా పట్టించుకున్న దాఖలాలు లేవని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఇలాంటి పరిస్థితులు మునుపెన్నడూ చూడలేదన్నారు. విద్యుత్ సరఫరా లేకపోతే వ్యవసాయ బోర్ల వద్ద కూడా నీటి కోసం పడిగాపులు కాయాల్సిందేనని అన్నారు. సంబంధిత అధికారులు స్పందించి సుందరయ్య నగర్ కాలనీలో నెలకొన్న తాగునీటి సమస్యను పరిష్కరించాలని మహిళలు కోరారు.

చెడిపోయిన బోరింగ్ వద్ద ఖాళీ బిందెలతో నిరసన తెలుపుతున్న మహిళలు

సాగు, తాగునీరందించడమే లక్ష్యం

- అట్టహాసంగా ఇండియా వేదిక అభ్యర్థి నామినేషన్ దాఖలు

ప్రజాశక్తి - ఆదోని

ఆదోని నియోజకవర్గ వాసులకు తాగు, సాగునీరందిస్తూ ఈ ప్రాంతాన్ని సస్యశ్యామలం చేయడమే లక్ష్యంగా పని చేస్తానని ఇండియా వేదిక తరపున కాంగ్రెస్ ఎమ్మెల్యే అభ్యర్థి రమేష్ యాదవ్ పేర్కొన్నారు. బుధవారం ఆదోని ఎమ్మెల్యే అభ్యర్థిగా నామినేషన్ మరో సెట్టు దాఖలు చేశారు. ఎస్‌కెడి కాలనీ వంశీ చైతన్య నర్సింగ్ హోమ్ నుంచి భీమాస్ కూడలి వరకు సిపిఎం సీనియర్ నాయకులు ఈరన్న, సిపిఐ రాష్ట్ర నాయకులు అజయ్ బాబు, కాంగ్రెస్ సీనియర్ నాయకులు దేవిశెట్టి ప్రకాష్, దిలీప్ ఢోకాతో వాహనంపై అభివాదం చేస్తూ ప్రదర్శన నిర్వహించారు. వాహనానికి ముందు ఎర్రజెండాలు రెపరెపలాడుతూ వీధులన్నీ ఎరుపెక్కాయి. సబ్ కలెక్టర్ కార్యాలయంలోని రిటర్నింగ్ అధికారి శివ నారాయణ శర్మకు నామినేషన్ పత్రాలు అందజేశారు. ఈ సందర్భంగా రమేష్ యాదవ్ మాట్లాడారు. ఆదోనిలో పరిశ్రమలు నెలకొల్పేందుకు అనుకూలంగా ఉన్నా నూతనంగా ఎలాంటి పరిశ్రమలూ నెలకొల్పలేదని తెలిపారు. వ్యవసాయంపైనే ఆధారపడి ఉండడం వల్ల వర్షాలు రాక, పంటలు పండక చిన్న, పెద్ద తేడా లేకుండా బెంగళూరు, చెన్నై, ముంబయి, హైదరాబాదు వంటి నగరాలకు వలస వెళ్తున్న పరిస్థితి ఉందని చెప్పారు. తుంగభద్ర దిగువ కాలువ నుంచి రెండు పంటలకు సాగునీరు అందించడంలో పాలకులు విఫలం చెందారని విమర్శించారు. తాను ఎమ్మెల్యేగా గెలిస్తే రెండు పంటలకు సాగునీరందించి ఈ ప్రాంతాన్ని సస్యశ్యామలం చేస్తామన్నారు. వామపక్షాల సహకారంతో ఎమ్మెల్యేగా గెలవడం ఖాయమని ధీమా వ్యక్తం చేశారు. ఇండియా వేదిక నాయకులు మారుతి, హనుమంతు, తిప్పన్న, కుమారస్వామి ఉన్నారు.

అభివాదం చేస్తున్న రమేష్ యాదవ్

నామినేషన్ పత్రాలు దాఖలు

ఆదోని సబ్ కలెక్టర్ కార్యాలయంలో రిటర్నింగ్ ఆఫీసర్ ఛాంబర్‌లో ఆదోని 146 అసెంబ్లీ రిటర్నింగ్ అధికారి, సబ్ కలెక్టర్ శివ నారాయణ శర్మకు ఎన్‌డిఎ కూటమి అభ్యర్థి పార్థసారథి రెండో సెట్టు, విట్టా రమేష్ మూడో సెట్టు, దేశాయ్ చంద్రన్న, వైసిపి అభ్యర్థి వై.జయమనోజ్ రెడ్డి, స్వతంత్ర అభ్యర్థి వి.దస్తగిరి నామినేషన్ పత్రాలను అందజేశారు.

మాట్లాడుతున్న విరుపాక్షి

'నామినేషన్'ను విజయవంతం చేసినందుకు కృతజ్ఞతలు

- వైసిపి ఆలూరు ఎమ్మెల్యే అభ్యర్థి విరుపాక్షి

ప్రజాశక్తి - చిప్పగిరి

తన నామినేషన్ కార్యక్రమానికి విచ్చేసిన నియోజకవర్గంలోని ఆరు మండలాల ప్రజాప్రతినిధులకు, మండల నాయకులకు, వివిధ పదవుల్లో ఉన్న వైసిపి నాయకులకు, కార్యకర్తలకు, తన శ్రేయోభిలాషులకు కృతజ్ఞతలు తెలుపుతున్నానని వైసిపి ఆలూరు ఎమ్మెల్యే అభ్యర్థి బుసినే విరుపాక్షి తెలిపారు. బుధవారం చిప్పగిరిలోని తన స్వగృహంలో విలేకరుల సమావేశంలో మాట్లాడారు. నియోజకవర్గంలో గతంలో ఎప్పుడూ చూడని జనసందోహంతో నామినేషన్‌కు వెళ్తున్నప్పుడు తనకు మంచి అనుభూతి కలిగిందని తెలిపారు. జగన్‌పై అభిమానంతో తనపై ఇంత మమకారం చూపిస్తున్న అందరికీ ఎంతో రుణపడి ఉంటానని చెప్పారు. అందరి సహకారంతో నియోజకవర్గ అభివృద్ధికి అంకితభావంతో పనిచేస్తానని తెలిపారు. ఈసారి ఎన్నికల్లో తనను గెలిపించాలని కోరారు. కో ఆప్షన్ సభ్యులు సర్వర్‌ఖాన్, వైసిపి నాయకులు శ్రీరాములు, సత్తార్ బాష, రామాంజనేయులు పాల్గొన్నారు.

గ్రామాల అభివృద్ధికి కృషి

- టిడిపి ఇన్‌ఛార్జ్ మీనాక్షి నాయుడు

ప్రజాశక్తి - ఆదోని

నియోజకవర్గంలోని గ్రామాల్లో సమస్యల పరిష్కారానికి కట్టుబడి ఉన్నామని, సాగు, తాగునీరు అందించేందుకు కృషి చేస్తామని మాజీ ఎమ్మెల్యే, టిడిపి ఇన్‌ఛార్జ్ మీనాక్షి నాయుడు తెలిపారు. బుధవారం మండలంలోని మాంత్రికి గ్రామానికి చెందిన వైసిపి నాయకులు, మాజీ సర్పంచి మృత్యుంజయ స్వామి, తమ్ముడు నాగరాజ్ స్వామి ఆధ్వర్యంలో 10 కుటుంబాలు ఆదోనిలోని మీనాక్షి నాయుడు స్వగృహంలో టిడిపిలో చేరారు. బోయ వెంకటేష్, ఈ.ఉరుకుందప్ప, రఫీక్, చాకలి మల్లయ్య, హుస్సేన్ బాష, రాజు, గిడ్డయ్య, లక్ష్మణ్, నారాయణ, బిటి.గోపాల్‌కు టిడిపి కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. నాయకులు పెద్ద గిడ్డయ్య, చాకలి గిడ్డయ్య, ఈవి రాముడు, రామాంజిని, నాగేంద్ర, రామ్ రాజ్ పాల్గొన్నారు.

టిడిపిపిలో 56 కుటుంబాలు చేరిక

ఆదోనిరూరల్ : మండలంలోని పెసలబండ గ్రామంలో 32 బీసీ, 24 ఎస్సీ కుటుంబాలు టిడిపిలో చేరాయి. ఆదోనిలోని నివాసంలో ఆదోని ఇన్‌ఛార్జ్ మీనాక్షి నాయుడు పార్టీ కండువా కప్పి పార్టీలో ఆహ్వానించారు. తెలుగు యువత మండల కార్యదర్శి సిహెచ్.వెంకట్రావు, బూత్ ఇన్‌ఛార్జ్ రవికుమార్, సీనియర్ నాయకులు రామాంజనేయులు, కోడుమూరు వీరప్ప, పోగు మారెప్ప, నిదరం పెద్ద లక్ష్మన్న పాల్గొన్నారు.

టిడిపిలోకి ఆహ్వానిస్తున్న మీనాక్షి నాయుడు

మాట్లాడుతున్న ధరణిరెడ్డి

కోసిగికి పుష్కలంగా నీరిచ్చే వరకు అడుగు పెట్టను

- వైసిపి యువ నేత ధరణీరెడ్డి

ప్రజాశక్తి - మంత్రాలయం

కోసిగికి పూర్తిస్థాయిలో నీరు ఇచ్చే వరకు కోసిగిలో అడుగు పెట్టనని వైసిపి ఎమ్మెల్యే అభ్యర్థి వై.బాలనాగిరెడ్డి కుమారుడు, వైసిపి యువ నేత వై.ధరణీధర్ రెడ్డి తెలిపారు. బుధవారం స్థానిక రాఘవేంద్ర సర్కిల్‌లో ప్రచార రథంపై ఆయన మాట్లాడారు. ఎమ్మెల్యేగా తమ తండ్రి ఎన్నో అభివృద్ధి పనులు చేశారన్నారు. పులికనుమ నుంచి పూర్తి స్థాయిలో కోసిగి ప్రజలకు నీటి అందిస్తామని పేర్కొన్నారు. 2029లో తమ అన్న వై.ప్రదీప్ రెడ్డి ఎమ్మెల్యేగా నిలబడతారని, అన్నను గెలిపించి చూపిస్తానని ధీమా వ్యక్తం చేశారు. యువతకు పెద్దపీట వేస్తానని, వారి భవిష్యత్తుకు బాటలు వేస్తానని హామీ ఇచ్చారు. ఎమ్మిగనూరు ఎమ్మెల్యే అవుతా, లేకపోతే సామాన్య కార్యకర్తగా పని చేస్తానని తెలిపారు. ఎమ్మెల్యేగా గెలిచి అభివృద్ధి చేస్తే ఇంతగా కష్టపడాల్సిన అవసరం ఉండదని చెప్పారు. ఎన్నికల్లో ఎంపీ అభ్యర్థి బివై.రామయ్యకు, ఎమ్మెల్యే అభ్యర్థి వై.బాలనాగిరెడ్డికి ఓటు వేసి గెలిపించాలని కోరారు.

నామినేషన్‌కు తరలిన వైసిపి నాయకులు

ప్రజాశక్తి - కౌతాళం

వైసిపి మంత్రాలయం ఎమ్మెల్యే అభ్యర్థి వై.బాలనాగిరెడ్డి నామినేషన్ కార్యక్రమానికి కౌతాళం మండలం నుంచి వైసిపి నాయకులు భారీ సంఖ్యలో తరలి వెళ్లారు. బుధవారం వైసిపి మండల కన్వీనర్ దేశాయ్ ప్రహ్లాద చారి ఆధ్వర్యంలో 34 వాహనాల్లో భారీగా తరలి వెళ్లారు. ఎంపిపి అమ్రేష్, వైస్ ఎంపిపి బుజ్జిస్వామి, కోఆప్షన్ సభ్యులు మాబు సాబ్, సర్పంచి పాల్ దినకరన్, మాజీ సర్పంచి అవతారం, ఉప సర్పంచి తిక్కయ్య, వడ్డే రాముడు, అబ్దుల్ సమ్మద్ తదితరులు తరలి వెళ్లారు. దాట్ల కృష్ణంరాజు తన గ్రూపుతో మంత్రాలయం చేరుకున్నారు. శ్రీనరసింహ ఉరుకుంద ఈరన్న స్వామి పాలకమండలి అధ్యక్షులు నాగరాజుగౌడ్ ఉరుకుంద వైసిపి నాయకులు, కార్యకర్తలతో నామినేషన్ కార్యక్రమానికి హాజరయ్యారు. రొడూరు గ్రామం నుంచి వైసిపి నాయకులు సుధాకర్ రెడ్డి, సోమిరెడ్డి, మల్లికార్జున రెడ్డి, పాండురంగా రెడ్డి, నర్సారెడ్డి కార్యకర్తలతో నామినేషన్ కార్యక్రమానికి హాజరయ్యారు. కుమ్మలనూరు నుంచి అనిల్, ఉప్పరహాల్ నుంచి ఏకం రెడ్డి, బాపురం నుంచి గురునాథ్ రెడ్డి, హాల్వి నుంచి చెన్నప్ప, బసవ ప్రభు, చూడి నుంచి రమేష్, ఉప్పలప్ప, నాగరాజు, శరణ, తోవి నుంచి నరసప్ప, నది చాగి నుంచి రామన్న గౌడ్ తరలివెళ్లారు.

నామినేషన్‌కు వెళ్లిన నాయకులు

వైసిపిలో చేరుతున్న నాయకులు

వైసిపిలోకి బూదూరు రెడ్డి సోదరులు

- బాలనాగిరెడ్డి గెలుపు కోసం కృషి చేస్తామని హామీ

ప్రజాశక్తి - మంత్రాలయం

టిడిపికి చెందిన బూదూరు రెడ్డి సోదరులు వైసిపిలో చేరారు. బుధవారం ఎమ్మిగనూరు మార్కెట్ యార్డు మాజీ ఛైర్మన్ బూదూరు లక్ష్మీకాంత్ రెడ్డి, ఆయన సోదరులు మల్లికార్జున రెడ్డి, సుధాకర్ రెడ్డి, శ్రీనివాసులు రెడ్డి, నర్సి రెడ్డి, లక్ష్మి రెడ్డి, యువ నాయకులు విక్రమ్ సింహా రెడ్డి, మరో 300 కుటుంబాలు టిడిపిని వీడి వైసిపిలో చేరాయి. టిటిడి పాలక మండలి సభ్యులు వై.సీతారామిరెడ్డి, వైసిపి మండలాధ్యక్షులు భీమిరెడ్డి, ఇన్‌ఛార్జ్ సివి.విశ్వనాథ్ రెడ్డి ఆధ్వర్యంలో వైసిపి కండువాలు వేసి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా విక్రమ్ సింహా రెడ్డి మాట్లాడారు. ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలు, అభివృద్ధికి ఆకర్షితులమై వైసిపిలో చేరినట్లు తెలిపారు. వై.బాలనాగిరెడ్డికి ఓటు వేసి, వేయించి అత్యధిక మెజార్టీతో గెలిపిస్తామని హామీ ఇచ్చారు. అంతకు ముందు గ్రామంలో వెలసిన లక్ష్మమ్మవ్వ దేవాలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించి, అక్కడి నుంచి మల్లికార్జున రెడ్డి ఇంటి వరకు సీతారామిరెడ్డిని ఊరేగింపుగా తీసుకెళ్లారు. వై.సీతారామిరెడ్డికి శాలువా, గజమాలతో వేసి సన్మానించారు. యాకోబ్, వెంకటేశ్వర్లు, కాంతప్ప, నల్లన్న పాల్గొన్నారు.

వైసిపి ప్రభంజనం ఖాయం

- బుట్టా రేణుక కోడలు సాహితి

ప్రచారం నిర్వహిస్తున్న బుట్టా సాహితి

ప్రజాశక్తి - ఎమ్మిగనూరు

ఈసారి ఎన్నికల్లో వైసిపి ప్రభంజనం సృష్టించడం ఖాయమని వైసిపి ఎమ్మెల్యే అభ్యర్థి బుట్టా రేణుక కోడలు బుట్టా సాహితి తెలిపారు. బుధవారం పట్టణంలోని 19వ వార్డు (కౌన్సిలర్ పూజేశ్వరి)లో పెద్ద హాస్పిటల్ నుంచి ప్రచారం మొదలుపెట్టారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడారు. 2019 ఎన్నికల్లో ఇచ్చిన హామీలను 99శాతం అమలు చేశామన్నారు. చెప్పిన వాటితో పాటు చెప్పనివి కూడా ప్రజల అభ్యున్నతి కోసం అమలు చేశామన్నారు. ఎన్నికల్లో రాష్ట్రవ్యాప్తంగా మరోసారి వైసిపి ప్రభంజనం సృష్టించడం ఖాయమన్నారు. కౌన్సిలర్లు పూజేశ్వరి పాల్గొన్నారు. అలాగే 8వ వార్డులో వైసిపి అధికార ప్రతినిధి కె.సునీల్ కుమార్ ఇంటింటి ప్రచారం నిర్వహించారు. 1వ వార్డులో వార్డు కౌన్సిలర్ కామర్తి నాగేశప్ప ఇంటింటి ప్రచారం నిర్వహించారు. 14వ వార్డులో వార్డు కౌన్సిలర్ ఖాసీం బేగ్ ఇంటింటి ప్రచారం నిర్వహించారు. 21వ వార్డులో వార్డు ఇన్‌ఛార్జ్ తారా రాజశేఖర్, వార్డు కన్వీనర్ సయ్యద్ చాంద్ ఇంటింటి ప్రచారం నిర్వహించారు.

విద్యార్థికి రాఘవేంద్ర రెడ్డి అభినందనలు

ప్రజాశక్తి - మంత్రాలయం

విద్యార్థిని అభినందిస్తున్న రాఘవేంద్ర రెడ్డి

పదో తరగతి ఫలితాల్లో 555 మార్కులు సాధించిన మాధవరం గ్రామానికి చెందిన వి.అరుంధతిని టిడిపి ఎమ్మెల్యే అభ్యర్థి ఎన్.రాఘవేంద్ర రెడ్డి అభినందించారు. బుధవారం ఆయన స్వగ్రామమైన మాధవరంలోని ఆయన స్వగృహానికి విద్యార్థిని పిలిపించి శాలువా వేసి సన్మానించి, స్వీట్ తినిపించి శుభాకాంక్షలు తెలిపారు. టిడిపి సీనియర్ నాయకులు పల్లెపాడు రామిరెడ్డి, ప్రయివేట్ పాఠశాల కరస్పాండెంట్ శ్రీనివాసులు ఉన్నారు.

ఇండియా వేదికతోనే అభివృద్ధి సాధ్యం

నంద్యాల ఎంపి అభ్యర్థి లక్ష్మీనరసింహయాదవ్ నామినేషన్

ప్రజాశక్తి-నంద్యాల కలెక్టరేట్

కాంగ్రెస్‌పార్టీ నాయకత్వంలోని ఇండియా వేదిక అధికారంలోకి వస్తేనే దేశానికి, రాష్ట్రానికి న్యాయం జరుగుతుందని కాంగ్రెస్‌పార్టీ నంద్యాల ఎంపీ అభ్యర్థి లక్ష్మీనరిసింహాయాదవ్, సిపిఎం నంద్యాల జిల్లా కార్యదర్శి టి.రమేష్‌కుమార్ తెలిపారు. ఆంధ్రప్రదేశ్‌కు ప్రత్యేక హోదా, రాయలసీమకు ఉత్తరాంధ్రకు బుందేల్ ఖండ్ తరహా ప్రత్యేక ప్యాకేజీ, పోలవరంకు జాతీయ హోదా, విశాఖ ఉక్కు పరిశ్రమను ప్రభుత్వ రంగంలోనే కొనసాగించడం. దుగ్గరాజ పట్టణం ఓడరేవును అభివద్ధి, కేంద్రీయ విద్య సంస్థలను ఏర్పాటు చేయడం, ఎయిమ్స్ తరహా వైద్య విద్యా సంస్థలను, సాంకేతిక పరిశ్రమలను, ఏర్పాటు చేస్తామని అన్నారు. నంద్యాల ఎంపి కాంగ్రెస్ అభ్యర్థి జె.లక్ష్మి నరసింహ యాదవ్ బుధవారం నామినేషన్ దాఖలు చేశారు. ఆయన వెంట సిపిఎం జిల్లా కార్యదర్శి టి.రమేష్ కుమార్, జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు ఎ.నాగరాజు కాంగ్రెస్ నాయకులు చింతల మోహన్‌రావు, దాసరి చింతలయ్య తదితరులు ఉన్నారు. నామినేషన్ అనంతరం ఆయన మీడియాతో మాట్లాడుతూ దేశ,రాష్టాభివృద్ధి కాంగ్రెస్ తోనే సాధ్యమన్నారు. గతంలో జలయజ్ఞములో భాగంగా మొదలు పెట్టి అసంపూర్తిగా ఉన్న సాగు నీటి ప్రాజెక్టులన్నీ కూడా పూర్తి చేసే భాద్యత కాంగ్రెస్ పార్టీ తీసు కుంటుందన్నారు. మహిళలకు పెద్ద పీట వేయాలనే ఉద్దేశంతో నారిమణి అనే ప్రత్యేకమైన హామినిచ్చామన్నారు. అధికారములోకి వచ్చిన వెంఠనే మహిళలకు ఇందిరమ్మ అభయం అనే గ్యారెంటీ కింద నెలకు రూ.5000ఇస్తామన్నారు. అంగన్వాడీ, ఆశా, ఆయా, మధ్యాహ్నం భోజన కార్మికులు రెట్టింపు జీతం ఇస్తామన్నారు. అధికారంలోకి వచ్చిన వెంటనే 100 రోజులలో దేశం మొత్తం మీదుగా దాదాపుగా 30 లక్షల ఉద్యోగాలు ఇస్తామన్నారు. అగ్నిపత్ ఎత్తివేసి పాత పద్ధతిలోనే ఆర్మీ ర్యాలీలు నిర్వహించాలని, పాత పెన్షన్ విధానం తెస్తామని, అన్ని శాఖలలో ఎన్ని ఉద్యోగాలు ఖాళీలు ఉంటే అన్ని పూర్తి చేస్తామన్నారు. విద్యకు,ఉద్యోగాలకు,వైద్యానికి పెద్ద పీఠ వేయడం జరుగుతుందని తెలిపారు. సిపిఎం జిల్లా కార్యదర్శి టి. రమేష్ కుమార్ మాట్లాడుతూ కేంద్రంలో నరేంద్ర మోడీ నాయకత్వంలోని ఎన్‌డిఏ కూటమిని ఓడిస్తేనే దేశ భవిష్యత్ ఉంటుందన్నారు. మోడీ అధికారం లోకి వచ్చాక ప్రతి ఒక్కరిపైన భారాలు పడ్డాయాన్నారు. రాష్ట్రంలో టిడిపి, వైసిపిలను ఓడించి ఇండియా వేదిక అభ్యర్థులను గెలిపించాలని కోరారు. కార్యక్రమంలో రహిమాన్ బాషా, శ్రీశైలం నియోజకవర్గం అభ్యర్థి అసెర్ ఇస్మాయిల్ , బనగానపల్లె అభ్యర్థి గూటం బాలపుల్లయ్య , జిల్లా ఉపాధ్యక్షులు అబ్దుల్ రెహ్మాన్, జిల్లా మైనారిటీ షేక్ మహబూబ్‌బాషా, డోన్ మండలం అధ్యక్షులు వడ్డే రాజశేఖర్, నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

మాట్లాడుతున్న లక్ష్మీనరసింహయాదవ్ , టి.రమేష్‌కుమార్

టిడిపి మేనిఫెస్టోను వివరిస్తున్న మాజీ ఎమ్మెల్యే బిసి జనార్ధన్‌రెడ్డి

టిడిపితోనే సంక్షేమం, అభివృద్ధి సాధ్యం

- మాజీ ఎమ్మెల్యే బిసి

ప్రజాశక్తి - బనగానపల్లె

తెలుగుదేశం ప్రభుత్వంతోనే సంక్షేమం, అభివృద్ధి సాధ్యమని మాజీ ఎమ్మెల్యే, టిడిపి అభ్యర్థి బిసి జనార్దన్ రెడ్డి పేర్కొన్నారు. బుధవారం పట్టణంలోని తెలుగుపేట ఏరియాలో టిడిపి ఆధ్వర్యంలో ప్రజాగళం కార్యక్రమాన్ని నిర్వహించారు. మాజీ ఎమ్మెల్యే ఇంటింటికి వెళ్లి చంద్రబాబు ప్రకటించిన సూపర్ సిక్స్ పథకాలను వివరిస్తూ మే 13న జరిగే ఎన్నికల్లో టిడిపి సైకిల్ గుర్తుకు ఓట్లు వేసి అత్యధిక మెజార్టీతో గెలిపించాలని ఓటర్లను కోరారు. ఈ సందర్భంగా బిసి జనార్దన్ రెడ్డి మాట్లాడుతూ గ్రామాలలో టిడిపి పాలనలో జరిగిన అభివృద్ధి తప్ప వైసిపి ఐదేళ్లలో ఎలాంటి అభివృద్ధి చేయలేదన్నారు. ఎన్నికల ముందు జగన్ రెడ్డి నవరత్నాలు అంటూ డప్పుకొట్టి, ఎన్నికలు అయ్యాక నవరత్నాలు నవ మోసాలు అయ్యాయని విమర్శించారు. టిడిపి ప్రభుత్వం అధికారంలోకి రాగానే సూపర్ సిక్స్ పథకాలను అమలు చేస్తామని తెలిపారు. కార్యక్రమంలో టిడిపి వాణిజ్య విభాగం నంద్యాల జిల్లా అధ్యక్షులు టంగుటూరి శీనయ్య, తెలుగు యువత జిల్లా అధ్యక్షులు బొబ్బల గోపాల్ రెడ్డి, పట్టణ ఉపసర్పంచ్ బురానుద్దీన్, టిడిపి పట్టణ అధ్యక్షులు ఖాసిం బాబు, వార్డు మెంబర్లు లాయర్ నాగేంద్ర రెడ్డి, టిప్ టాప్ కలాం, రజాక్, టిడిపి నాయకులు రాయలసీమ సలాం, ఎర్రబోలు పవన్ కుమార్ రెడ్డి, ఎల్లయ్య, శ్రీనివాసులు, ఖాదర్ బాషా, సయ్యద్ హుస్సేన్, హమ్మద్ హుస్సేన్, టిడిపి, జనసేన నాయకులు, కార్యకర్తలు, ప్రజలు పాల్గొన్నారు.

అశేష జనవాహినితో ఇంతియాజ్ నామినేషన్

ప్రజాశక్తి-కర్నూలు క్రైమ్

అశేష జన వాహిని మధ్య కర్నూలు వైసిపి ఎమ్మెల్యే అభ్యర్థి ఎఎండి ఇంతియాజ్ బుధవారం నామినేషన్ కర్నూలు రిటర్నింగ్ అధికారి భార్గవ తేజకు అందజేశారు. ఉదయం తొమ్మిది గంటలకు కీర్తిశేషులు డాక్టర్ ఇస్మాయిల్ స్వగృహంలో కుటుంబ సభ్యులతో కలిసి సర్వమత ప్రార్థనలు జరిపిన తర్వాత నగరంలోని జమ్మి చెట్టు ప్రాంతానికి చేరుకున్నారు.కర్నూలు ఎమ్మెల్యే హఫీస్‌ఖాన్, మాజీ ఎమ్మెల్యే ఎస్‌వి మోహన్ రెడ్డి, వైసిపి నాయకులు అహమ్మద్ అలీఖాన్, కర్నూలు పార్లమెంట్ అభ్యర్థి బివై రామయ్య, కెడిసిసి బ్యాంక్ చైర్మన్ విజయ మనోహరి, వైసిపి జిల్లా అధ్యక్షులు సత్యనారాయణమ్మ, గడ్డం రామకృష్ణ, తెర్నేకల్లు సురేంద్ర రెడ్డి, రాజా విష్ణు వర్ధన్ రెడ్డి, సిహెచ్ మద్దయ్య, నాయకులుతో కలిసి ప్రచార రథం పైకి ఎక్కారు. అప్పటికే వేలాదిగా తరలివచ్చిన వైసిపి కార్పొరేటర్లు నాయకులు కార్యకర్తలు ప్రజలు అభిమానులతో కలిసి జమ్మి చెట్టు ప్రాంతం నుంచి భారీ జన సందోహంతో ర్యాలీ ముందుకు సాగింది. పాతబస్తీలో వన్‌టౌన్, పూల బజార్, చౌక్, నెహ్రూ రోడ్డు, పాత కంట్రోల్ రూమ్, వైసిపి సర్కిల్ మీదుగా మునిసిపల్ కార్యాలయం వరకు ర్యాలీ కొనసాగింది. నాలుగు గంటలకు పైగా కొనసాగిన ర్యాలీలో ప్రజలు, మహిళలు ఎఎండి ఇంతియాజ్ కు బ్రహ్మరథం పట్టారు. మండుటెండలను సైతం లెక్కచేయక మహిళలు కార్యకర్తలు వేలాదిగా ర్యాలీలో పాల్గొన్నారు. వన్‌టౌన్, పాత కంట్రోల్ రూమ్ మహావీర్ చౌక్ వద్ద భారీ క్రేన్లతో గజ మాలలు వేసి కార్యకర్తలు స్వాగతం పలికారు. ప్రదర్శన మున్సిపల్ కార్యాలయం వరకు సాగింది. ఇంతియాజ్‌తో పాటు బివై రామయ్య, ఎమ్మెల్యే హఫీజ్ ఖాన్, కర్నూలు మాజీ ఎమ్మెల్యే ఎస్‌వి మోహన్ రెడ్డి, వైసిపి నాయకులు అహ్మద్ అలీ ఖాన్‌లతో రిటర్నింగ్ అధికారికి నామినేషన్ పత్రాలను అందజేశారు. నాయకులు కార్యకర్తలు, ప్రజలు పాల్గొన్నారు. ఇంతియాజ్ సోదరులు, వైసిపి నాయకులు ఎండి అస్లాం, కేఎం అన్వర్ బాష, మునవర్ బాష, ఇర్ఫాన్, వైసిపి కార్పొరేటర్లు పాల్గొన్నారు.

నామినేషన్ వేయడానికి ప్రత్యేక వాహనంలో ఎమ్మెల్యే, ఇతర నేతలతో కలిసి వెళ్తున్న ఇంతియాజ్

కాంగ్రెస్ అభ్యర్థుల తుది జాబితా

కర్నూలుకు జిలాని భాష బరిలోకి

ప్రజాశక్తి -కర్నూలు కలెక్టరేట్

కర్నూలు జిల్లాలో పెండింగులో ఉన్న అసెంబ్లీ నియోజకవర్గాల బరిలో నిలిచే అభ్యర్థుల జాబితాను బుధవారం డిసిసి అధ్యక్షుడు కె. బాబురావు ఓ ప్రకటనలో పేర్కొన్నారు. కర్నూలు అసెంబ్లీ నియోజకవర్గానికి కాంగ్రెస్ అభ్యర్థిగా షేక్ జిలానిబాష, ఎమ్మిగనూరు అసెంబ్లీ నియోజకవర్గానికి ఎం కాశీం వలి, మంత్రాలయం అసెంబ్లీ నియోజకవర్గానికి కాంగ్రెస్ అభ్యర్థిగా పిఎస్.మురళీకష్ణరాజు పేర్లను ఖరారు చేసినట్టు డిసిసి అధ్యక్షులు వెల్లడించారు.

గూడూరులో 20 మంది వాలంటీర్ల రాజీనామా

ప్రజాశక్తి-గూడూరు

గూడూరు నగర పంచాయతీలో 98 వాలంటీర్లు పనిచేస్తున్నారు. బుధవారం నాడు 20 మంది వాలంటీర్లు రాజీనామా చేసి నగర పంచాయతీ కమిషనర్ దివాకర్ రెడ్డికి రాజీనామా లేఖలు ఇచ్చారు. కొంతమంది వాలంటరీలు రాజీనామా చేయడానికి ముందు వెనక ఆలోచిస్తున్నట్లు వాలంటీర్లు తెలుపుతున్నారు

పేదల అభివద్ధే లక్ష్యం: కంగాటి శ్రీదేవి

ప్రజాశక్తి -తుగ్గలి

రాష్ట్ర ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి అమలు చేస్తున్న సంక్షేమ పథకాలతో పేదల అభివృద్ధి చెందుతున్నారని పత్తికొండ ఎమ్మెల్యే కంగాటి శ్రీదేవి అన్నారు. గురువారం కోడలురమ్య రెడ్డితో కలిసి మారెళ్ల గ్రామంలో ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ రాజకీయాలకతీతంగా సిఎం జగన్ సంక్షేమం పథకాలను అందించారని, గత టిడిపి ప్రభుత్వం పేదలను పట్టించుకోలేదని ఆమె విమర్శించారు. తమ ప్రభుత్వంలో గ్రామాలలో సచివాలయాలు రైతు భరోసా కేంద్రాలు వెల్నెస్ కేంద్రాలు నిర్మించామని దీంతో ప్రజలకు కావలసిన సౌకర్యాలు త్వరితగతిన స్థానికంగా అందుకున్నారన్నారు. సంక్షేమ పథకాల అమలుతో రాష్ట్రంలో జగన్ గాలి వీస్తుందని, మరోసారి జగన్ ముఖ్యమంత్రి కావడం ఖాయం అన్నారు. ఓటమిని జిర్ణించి కోలేక టిడిపి సైతం అడ్డుకుందని అన్నారు. టిడిపి పాలన పాలనలో తేడాను గమనించి మేలు చేసే ప్రభుత్వాన్ని ఎన్నుకోవాలని అన్నారు. నిత్యం అందుబాటులో ఉంటున్న తనకు ఓట్లేసి గెలిపించాలన్నారు. వైసిపి నాయకులు సుధాకర్ రెడ్డి, లింగన్న , వెంకటేష్ కార్యకర్తలు పాల్గొన్నారు.

గతంలో అభివృద్ధి చేశాం ఆదరించండి

డోన్ టిడిపి అసెంబ్లీ అభ్యర్థి కోట్ల సూర్యప్రకాష్‌రెడ్డి

ప్రజాశక్తి - ప్యాపిలి /బేతంచెర్ల

డోన్ టిడిపి ఎమ్మెల్యే అభ్యర్థిగా కోట్ల జయసూర్య ప్రకాష్ రెడ్డి బుధవారం డోన్ రెవెన్యూ డివిజన్ కార్యాలయంలో నామినేషన్ దాఖలు చేశారు. నామినేషన్ అనంతరం కోట్ల విలేకరులతో మాట్లాడారు. గతంలో సుజాతమ్మ ఎమ్మెల్యేగా, తాను కేంద్ర మంత్రిగా ఉన్నప్పుడు దాదాపుగా రూ.52 కోట్లతో నియోజకవర్గానికి తాగునీటి సమస్య పరిష్కారాన్ని చూపామని అన్నారు. ఎన్నికల ప్రచారంలో ఇంటింటికి తాము వెళుతున్నప్పుడు మంచినీళ్ల లేక ప్రజలు తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారని తమ దృష్టికి తెచ్చారన్నారు. సమస్యలను తీర్చలేని బుగ్గన ఐదేళ్ల పాలనలో ఏమి అభివృద్ధి చేశామని ప్రశ్నించారు. టిడిపి అధికారంలోకి రాగానే డోన్ నియోజకవర్గ సమస్యలను పరిష్కరిస్తామన్నారు.

నంద్యాల ఎంపి అభ్యర్థి బైరెడ్డి శబరి మాట్లాడుతూ దాడులు చేస్తూ, అక్రమ కేసులు పెడుతూ పోలీసుల సహాయంతో గ్రామాల్లో భయాందోళనలు సృష్టిస్తున్న అధికార పార్టీ నాయకుల్లో అభద్రతా భావంతో, అసహనంతో ఉన్నాయనడానికి ఇవే నిదర్శనమన్నారు. టిడిపి, బిజెపి, జనసేన కార్యకర్తలకు ఏ హాని జరిగినా సహించే ప్రసక్తే లేదని హెచ్చ రించారు. కార్యక్రమంలో టిడిపి రాష్ట్ర కార్య నిర్వాహక కార్యదర్శి ధర్మారం సుబ్బారెడ్డి, కెఇ జయన్న, లక్క సాగరం లక్ష్మిరెడ్డి, కెయి జయన్న, మన్నె సుబ్బారెడ్డి, కోట్ల సుజాతమ్మ, కోట్ల రాఘవేంద్రరెడ్డి, నివేదితమ్మ, చిత్రారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

బనగానపల్లె వైసిపి అభ్యర్థి కాటసాని నామినేషన్

ప్రజాశక్తి - బనగానపల్లె

బనగానపల్లె వైసిపి అభ్యర్థిగా ఎమ్మెల్యే కాటసాని రామిరెడ్డి నామినేషన్ పత్రాలను బుధవారం పట్టణంలోని తహాశీల్దార్ కార్యాలయంలో రిటర్నింగ్ అధికారి కామేశ్వరరావుకు అందజేశారు. ఎమ్మెల్యే కాటసాని రామిరెడ్డి సతీమణి కాటసాని జయమ్మ కూడా నామినేషన్ దాఖలు చేశారు. ముందుగా కాటసాని రామిరెడ్డి నివాసంలో వేద పండితుల ఆశీర్వచనాలు, గోమాతకు పూజా కార్యక్రమాలు నిర్వహించారు. అనంతరం ఎమ్మెల్యే కాటసాని రామిరెడ్డి, సతీమణి కాటసాని జయమ్మ, కుమారుడు కాటసాని ఓబుల్ రెడ్డి, కోడలు కాటసాని మేధా శ్రీ రెడ్డి, సోదరుడు కాటసాని తిరుపాల్ రెడ్డి, వియ్యంకులు పెద్దిసాయిరెడ్డి, పెద్ది సుప్రియ రెడ్డి, ఆర్‌కె.మోహన్‌రెడ్డి, ఆర్‌కె.సుధీర, జిల్లా పరిషత్ చైర్మన్ ఎర్రబోతుల పాపి రెడ్డిలతో కలిసి వెళ్లి నామినేషన్ వేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే కాటసాని రామిరెడ్డి మాట్లాడుతూ పేదలకు, పెత్తందారుల మధ్య జరుగుతున్న ఎన్నికల సమరంలో పేదల పక్షాన నిలబడిన వైసిపిని గెలిపించాలన్నారు. పేద ప్రజలకు వైసిపి ప్రభుత్వం కులమతాలకు, పార్టీలకతీతంగా అమలు చేసిన సంక్షేమ పథకాలే గెలిపిస్తాయని ధీమా వ్యక్తం చేశారు. కార్యక్రమంలో వైసిపి అవుకు మండల కన్వీనర్ బివి నాగార్జున రెడ్డి, నాయకులు డాక్టర్ మహమ్మద్ హుస్సేన్, జిల్లెల్ల శంకర్ రెడ్డి, పాతపాడు వెంకటేశ్వర రెడ్డి, సూరి, ప్రజా ప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

నామినేషన్ వేయడానికి కుటుంబసభ్యులు, జడ్పి చైర్మన్‌తో కలిసి వెళ్తున్న కాటసాని రామిరెడ్డి